# జనవాహిని




డెవిల్ కలెక్షన్స్ వీక్

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -79 | బుధవారం 10-1-2024 | పేజీలు -4. | వెల రూ.2/-

## పాలమూరు-రంగారెడ్డిని ఆపొద్దు



- ఇప్పటికే 90శాతం పనులు పూర్తి చేశాం
- ముందుగా రాయలసీమ సంగమేశ్వరను ఆపాలి
- ప్రధానితో మాట్లాడి జాతీయహోదా తేవాలి
- మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత

వివరాలు 2లో

## ప్రజాపాలన దరఖాస్తుల రోడ్డుపాలు

- నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరి సస్పెన్షన్
- ఘటనపై ఆరా తీసిన మంత్రి పొన్నం ప్రభాకర్



2లో

## తెలుగు రాష్ట్రాల్లో ఒకేదఫా ఎన్నికలు

ఓటర్లు అక్కడా ఇక్కడా ఓటేయకుండా చర్యలు

కేంద్ర ఎన్నికల సంఘానికి వైసిపి ఫిర్యాదు

జనసేనకుకు ఆహ్వానంపై విజయసాయి అభ్యంతరం



వివరాలు 2లో

### విడతలవారీగా

- మిగతా 2లో పేజిలో

# రైతుబంధును అమలు

- ఎకరా, రెండెకరాల వారికి ముందుగా చెల్లింపు
- ఫార్మూలా రేస్‌తో వచ్చే లాభం లేదు
- 110 కోట్లు రాష్ట్ర ధనం వృధా చేశారు
- ఫార్ములాపై ఐఎఎస్ అరవింద్ కుమార్‌కు నోటీసులు
- వెల్లడించిన డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క





హైదరాబాద్,జనవరి9 జనవాహిని

విడతలవారీగా రైతుబంధును అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రైతుబంధుకి రోజు వారీగా నిధులు విడుదల చేస్తామన్నారు. ఒక ఎకరం వరకు రైతు బంధు అకౌంట్స్‌లో జమ అయ్యిందని.. 2 ఎకరాల వారికి రైతు బంధు పడుతోందని తెలిపారు. విడుతల వారీగా నిధులు విడుదల చేసి రైతు బంధు ఇస్తామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ వాళ్ళు హామీలు చేయక పోతే బాగుండు అని బీఆర్ఎస్ నేతలు కోరుకుంటున్నారని భట్టి విక్రమార్క వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రజాభవన్‌లో ఎవరైనా రోజు ఉదయం 8:30 నుంచి 9:30 వరకు కలవొచ్చని అన్నారు. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ఏమీ చేయలేదని విమర్శించారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాల ఆయకట్టు ఇస్తామని అన్నారు ఇచ్చారా? అని ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూమ్‌లు అన్నారు హామీ గత ప్రభుత్వం ఏమి చేసిందని నిలదీశారు. తాము సంపదని సృష్టిస్తామన్నారు. హైదరాబాద్ లో గతేడాది నిర్వహించిన ఫార్ములా ఈ రేసింగ్ ఒప్పందానికి సంబంధించి విక్రమార్క విమర్శలు చేశారు. ఆ ఈవెంట్ అనేది ఓ కంపెనీకి లబ్ది చేకూర్చడం కోసమే పెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని పచ్చిగా అమ్మకానికి పెట్టిందని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫార్ములా రేసుతో రాష్ట్రానికి వచ్చే లాభం ఏమీ లేదని ప్రశ్నించారు. ఓ కంపెనీకి లబ్ది చేయడం కోసమే ఫార్ములా రేసు నిర్వహించారని.. దాన్ని వ్యాపార సూత్రాలకు విరుద్ధంగా నిర్వహించారని ఆరోపించారు. ఈ రేసుకు రూ.110 కోట్లు కట్టారని.. ఇప్పుడు తాము ఫార్ముల ఈ-రేసు రద్దు చేయడంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని భట్టి విక్రమార్క అన్నారు. ఫార్ములా ఈ రేసింగ్ రద్దు కావడంపై మాజీ మంత్రుల వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని అన్నారు. ప్రభుత్వంపై ప్రజలకు ఎన్నో ఆశలు ఉన్నాయని.. ప్రతిపైసా ప్రజల అవసరాల కోసం మాత్రమే తాము ఖర్చు చేస్తామని వివరించారు. గత ప్రభుత్వ తప్పిదాలను తాము కచ్చితంగా సరిచేస్తామని అన్నారు. తప్పుడు ప్రచారం చేస్తే కఠన చర్యలు తీసుకుంటామని భట్టి విక్రమార్క హెచ్చరించారు.



## తప్పులతడకగా ఓటర్ల జాబితా

- ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు
- సమగ్ర జాబితాను రూపొందించాల్సిందే
- ప్రజాస్వామ్యాన్ని అపహాసయం చేస్తున్న వైసిపి
- ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేసిన బాబు, పవన్

# ప్రజలు బిఆర్ఎస్‌ను తిరస్కరించలే

- ఖమ్మం లాంటి జిల్లాల్లోనే సమస్య
- 11 స్థానాల్లో తక్కువ మెజార్టీతో ఓడాం
- ఖమ్మం నియోజకవర్గ సమీక్షలో కెటిఆర్







హైదరాబాద్,జనవరి9జనవాహిని

ఖమ్మం వంటి ఒకటి రెండు జిల్లాల్లో తప్పితే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని పూర్తిగా తిరస్కరించలేదని ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. నేడు ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గస్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 39 ఎమ్మెల్యే సీట్లను గెలవడంతో పాటు 11 స్థానాలు అత్యల్ప మెజారిటీతో చేజారిపోయామన్నారు. ప్రజల్లో ఉన్న అసంతృప్తికి కారణాలు చర్చించుకుని.. సమీక్షించుకుని ముందుకు సాగుతామని తెలిపారు. వాగ్దానం చేసిన దానికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో అసహనం ప్రారంభమైంది. ప్రజల విశ్వాసాన్ని స్వల్పకాలంలో కోల్పోయే లక్షణం కాంగ్రెస్ పార్టీ సొంతం. 1989 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీపిని తిరస్కరించి కాంగ్రెస్‌ను గెలిపించారు. కేవలం ఏడాదిన్నర స్వల్పకాలంలోనే

- మిగతా 2లో పేజిలో



# కాళేశ్వరంపై జ్యుడిషియల్ విచారణ

- హైకోర్టు సిజెకు ఏలఖ రాసిన ప్రభుత్వం
- విచారణకు సిట్టింగ్ జడ్జిని కేటాయించాలని వినతి
- విచారణ కొనసాగుతుందన్న మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,జనవరి9జనవాహిని

కాళేశ్వరంపై న్యాయవిచారణ చేయిస్తామని అసెంబ్లీ వేదికగా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి ఆ మేరకు హైకోర్టు చీఫ్ జస్టిస్ కు ప్రభుత్వం నుంచి లేఖ వెళ్లింది. మేడిగడ్డపై జ్యుడిషియల్ ఎంక్వైరీకి సిట్టింగ్ జడ్డిని కేటాయించాలని ప్రభుత్వం అధికారికంగా లేఖ ద్వారా కోరింది. ప్రాజెక్టు నిర్మాణంలో కీలక వ్యక్తి ఎవరు ? ఏం చేశారు ? కాంట్రాక్టు ఎలా ఫైనల్ అయ్యింది ? నిర్మాణంలో లోపాలు అనే అంశాలపై జ్యూడిషియల్ ఎంక్వైరీ

- మిగతా 2లో పేజిలో

# తప్పులతడకగా ఓటర్ల జాబితా



విజయవాడ,జనవరి9:ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ జాబితాలో తప్పులు ఉన్నాయని వాటిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా రాష్ట్ర అధికారులు పట్టించుకోలేదని ఎన్నిక సంఘానికి టీడీపీ, జనసేన అధినేతలు ఫిర్యాదు చేశారు. మంగళవారం ఉదయం ఈసీతో సమావేశమైన చంద్రబాబు, పవన్ కల్యాణ్ చర్యలు తీసుకోవాలని జాబితా సరిచేయాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చంద్రబాబు... రాష్ట్రంలోని ఓటర్ల లిస్టులో జరుగుతున్న అక్రమాలు, ఎన్నికల సిబ్బంది నియామకంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.ఇక్కడ కూడా అలాంటి ప్రయత్నాలు చేయాలని సూచించారు. అన్నింటినీ విన్న ఈసీ సభ్యులు... ప్రజాస్వామ్యాన్ని కాపాడేలా పని చేస్తామన్నారు. అవసరమైతే సెంట్రల్ పోలీసు అబ్జర్వర్‌లను పంపించారని చంద్రబాబు రిక్వస్ట్ పెట్టారు. ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు మానిటర్ చేయాల్సి ఉందని ఒక్క దొంగ ఓటు ఉన్న ఈసీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కోర్టుకైనా వెళ్లి తప్పు చేస్తే వారికి శిక్ష పడే వరకు నిద్రపోమన్నారు. ఈసీ సభ్యులు రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చేలా మాట్లాడారని అన్నారు. కచ్చితంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపినట్టు వివరించారు. అన్ని విషయాలు చాలా స్పష్టంగా వివరించామని... తమ వాదనను సుదీర్ఘంగా వివరించామన్నారు. అన్నింటికి రుజువులు ఇచ్చామని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఇక్కడ వైసీపీ నేతలు, ప్రభుత్వం చేస్తోందని ఫిర్యాదు చేశామన్నారు చంద్రబాబు. తమపై, తమ కార్యకర్తలపై అనవసరమైన కేసులు పెట్టి వేధిస్తున్న విషయాన్ని కూడా ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల్లో పని చేయకుండా ముందస్తుగా ఇలాంటి కుట్ర చేస్తున్న విషయాన్న వివరించామన్నారు. పార్టీలతో సంప్రదాయబద్ధంగా ఎన్నికల్లో పని చేస్తున్న వ్యవస్థలను కూడా నాశనం చేసేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు చంద్రబాబు. ఇన్నాళ్లూ ప్రజలకు అన్యాయం చేస్తూ వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు ప్రజల్లో వ్యతిరేకత చూసి ఓట్లు తొలగించే కుయుక్తులకు సిద్ధమైందన్నారు. ఉన్న ఓట్లు తీసేసి దొంగ ఓట్లు చేసేందుకు ఫామ్ 6 ద్వారా దరఖాస్తు చేస్తోంది వివరించినట్టు తెలిపారు. వీటికి ఉదాహరణగా చంద్రగిరిలో ఫామ్ 6 కింద లక్షా 15 వేలు ఓట్లు చేర్చే ప్రయత్నం చేశారని తెలిపారు. ఇందులో 33 వేల ఓట్లు చేర్చేందుకు కిందిస్థాయి సిబ్బంది ఒకే చెప్పేశారని తెలిపారు. వీటిని రుజువులతో ఈసీకి ఇచ్చినట్టు పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వ అరాచకాలకు స్టేట్ ఎలక్షన్ కమిషనర్ పని చేయలేక కేంద్ర భద్రత అడిగిన విషాయన్ని ఎన్నికల సంఘం దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. పోలింగ్ విధుల కోసం దేశవ్యాప్తంగా టీచర్స్‌ను, ప్రభుత్వ ఉద్యోగులను నియమిస్తుంటారని ఇక్కడ మాత్రం సొంత మనుషులను నియమిస్తున్నారని తెలిపారు. తను ఎంపిక చేసుకున్న సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో ఎన్నికల తంతు నిర్వహిం(చాలనే పన్నాగానికి సిద్ధమైనట్టు వివరించారు. బీఎల్‌వోలుగా ఉపాధ్యాయులు, ప్రభుత్వాధికారులు నియమించేవాళ్లని చంద్రబాబు గుర్తు చేశారు. అలాంటి అప్పుడు తప్పులు చాలా తక్కువ జరిగేవని... తప్పులు జరిగే చర్యలు తీసుకుంటారనే భయంతో వాళ్లంతా పర్ఫెక్ట్‌గా పని చేసే వాళ్లను తెలిపారు. ఇప్పుడు మాత్రం బీఎల్‌వోలుగా మహిళా పోలీసులను నియమించారని పేర్కొన్నారు. 83 నియోజకవర్గాల్లో మహిళా పోలీసులే బీఎల్‌వోలుగా ఉన్నారని తెలిపారు. వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంలో కలెక్టర్లతోపాటు ప్రభుత్వ సిబ్బంది పాల్గొంటున్నారని అందరూ క్యాంపెయిన్ చేస్తున్నారని వివరించారు. టీడీపీ, జనసేన నేతలపై ఆరేడు వేల కేసులు పెట్టారని చంద్రబాబు తెలిపారు. ఒక్క పుంగనూరులోనే 250 మందిపై కేసులు ఉన్నాయి వీరిలో 200 మంది జైలుకు వెళ్లి వచ్చారన్నారు. ఇప్పుడ బైండ్ ఓవర్ కేసులు పెడుతున్నారు. ఎలక్షన్‌లో ఎవరూ పని చేయకుండా చేస్తున్నారన్నారు. ఇది జరిగితే ప్రజాస్వామ్య ఖూనీ అయిపోయినట్టేనన్నారు. హైదరాబాద్‌లో ఓటు వేసిన వాళ్లు ఇతర ప్రాంతాల్లో ఓటు వేసిన వాళ్లు ఏపీలో ఓటు వేస్తారన్న ఆరోపణలపై చంద్రబాబు స్పందించారు. రెండు చోట్ల ఓటు వేయడం తప్పని అలాగని అక్కడ ఓటు వేయకుండా ఉన్న వారికి అవకాశం ఇవ్వకపోవడం కూడా తప్పే అన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తుల రోడ్డుపాలు

హైదరాబాద్,జనవరి9: ప్రజాపాలన దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఘటనపై తెలంగాణ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. బాలానగర్ ఫ్లై ఓవర్‌పై పడిపోయిన అభయ హస్తం దరఖాస్తుల ట్రాన్స్‌పోర్టు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై బల్దియా చర్యలకు దిగింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు అందించాలని డిప్యూటీ జోనల్ కమిషనర్‌ను కమిషనర్ రొనాల్డ్ రోస్ ఆదేశించారు. అనంతరం దరఖాస్తుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరిపై జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ వేటు వేశారు. ఆన్‌లైన్ ఎంట్రీ చేసే క్రమంలో అనవసరంగా బయటివారికి అప్లికేషన్లు ఇచ్చి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు టీమ్ లీడర్స్‌పై వేటు పడింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ టీమ్ లీడర్, హయత్‌నగర్ టీమ్ లీడర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో అప్లికేషన్స్ పెట్టుకుంటే, వాటిని జాగ్రతగా అప÷-లోడ్ చేయాలన్నారు. ప్రజలకు సంబంధించిన అప్లికేషన్స్ విషయంలో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించినా చర్యలు తప్పవని రొనాల్డ్ హెచ్చరించారు. ఏ ఒక్క అప్లికేషన్ వదలకుండా అప÷-లోడ్ చేయాల్సిందే అని స్పష్టం చేశారు. అరుహులైన వారు అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని.. ఎవరు సోషల్ మీడియాలో వచ్చే వాటిని నమ్మవద్దని జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ వినతి చేశారు. కాగా... బాలానగర్ ప్లైఓవర్‌పై ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తులు దర్శనమిచ్చిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. అభయహస్తం దరఖాస్తుల డేటా ఎంట్రీ బాధ్యతను ప్రభుత్వం ఓ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించింది. ర్యాపిడో వెహికిల్‌పై దరఖాస్తులను తరలిస్తుండగా అవి రోడ్డుపై పడిపోయాయి. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలానికి చెందిన దరఖాస్తులుగా గుర్తించడం జరిగింది. ప్రజాపాలన దరఖాస్తులు రోడ్డు పాలయ్యాయని వస్తున్న విమర్శల నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. దరఖాస్తులు రోడ్డుపాలైన విషయంపై జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను మంత్రి వివరణ కోరారు. దీనిపై మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో నిబంధనలకు వ్యతిరేకంగా ఉద్యోగం పొందిన వారంతా వెంటనే రాజీనామా చేయాలన్నారు. బీఆర్ఎస్ అండతో ప్రభుత్వ శాఖలలో దొడ్డి దారిన ఉద్యోగులంతా వెళ్లిపోవాలన్నారు. ఈ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్ళి విచారణ చేయాలని కోరనున్నట్లు తెలిపారు. తెలంగాణలో నిజమైన నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కాలన్నారు. అన్ని శాఖల్లో విచారణ జరగాలని తెలిపారు. ఎంపీ సంతోష్ చెల్లి కూడా భూనిర్వాసితుల కోటాలో ప్రభుత్వ భూమి తీసుకున్నారని.. అలాంటి వారు కూడా భూమి ఇచ్చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన హయత్ నగర్ సూపరింటెండెంట్ మహేందర్ ను సస్పెండ్ చేశారు. మరో చోట కుత్బుల్లాపూర్ లోనూ అభయహస్తం దరఖాస్తులు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో కనిపించడంతో సంబంధిత అధికారిపై వేటు వేశారు. ప్రజలు..ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో అప్లికేషన్స్ పెట్టుకుంటే.. వాటిని జాగ్రత్తగా అప÷-లోడ్ చేయాలని కమిషనర్ హెచ్చరించారు. ఏ ఒక్క అప్లికేషన్ వదలకుండా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అర్హులైన వారు అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతా యన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మొద్దని సూచించారు. ప్రజాపాలన దరఖాస్తులన ఆన్ లైన్ లో అప÷-లోడ్ చేస్తున్నారు.కోటి 25లక్షల అప్లికేషన్లను 30 వేల మంది జనవరి 30 వరకు ఆన్ లైన్ లో ఎంట్రీ చేయనున్నారు.

## సంగీత దర్శకుడు రషీద్ ఖాన్ కన్నుమూత

ముంబై,జనవరి9: సినీ ఇండస్ట్రీలో విషాదం నెలకొంది. ప్రముఖ సంగీత దర్శకుడు రషీద్ ఖాన్(55) కన్నుమూశారు. గతనెల కోల్‌కతాలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన ఆయన మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ప్రొస్టేట్ క్యాన్సర్‌కు చికిత్స పొందుతూ మరణించినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని బదౌన్‌లో జన్మించిన రషీద్ ఖాన్ జబ్ వి మెట్ అనే బాలీవుడ్ చిత్రంలోని ఆవోగే జబ్ తుమ్ అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కాగా.. కళారంగంలో ఆయన సేవలకు గానూ భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం, 2006లో సంగీత నాటక అకాడమీ పురస్కారం లభించింది.

# తెలుగు రాష్ట్రాల్లో ఒకేదఫా ఎన్నికలు

అమరావతి,జనవరి9 ఏపీ, తెలంగాణలో ఒకే సారి ఎన్నికలు పెట్టాలని ఎన్నికల సంఘాన్ని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కోరారు. ఇక్కడి ఓటర్లు అక్కడ, అక్కడి ఓటర్లు ఇక్కడా ఓటేయకుండా అడ్డుకోవాల్సి ఉందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం విజయవాడలో నిర్వహించిన సమావేశానికి పార్టీల నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో వారి అభ్యంతరాలను , ఫిర్యాదులను సీఈసీ స్వీకరించింది. ఈ క్రమంలో వైసీపీ నుండి ఎంపీ విజయసాయి రెడ్డి ఈ సమావేశానికి హాజర్యయారు. ఈ సందర్భంగా టీడీపీ ఇల్లీగల్ ఓటర్ ప్రొఫైలింగ్ చేస్తుందని సీఈసీకి ఫిర్యాదు చేశారు. జనసన గుర్తింపులేని పార్టీ అని, దానిని ఎలా అనుమతించారని ఎన్నికల కమిషన్ ను తాము ప్రశ్నించామని విజయసాయి రెడ్డి తెలిపారు. తెలంగాణలో ఓటర్లుగా నమోదయిన వారంతా ఇక్కడ కూడా నమోదు చేసుకున్నారని, రెండుచోట్ల ఓటు వేయకుండా నిరోధించాలని తాము ఎన్నికల కమిషన్ ను కోరామని తెలిపారు. ఎక్కడా బోగస్ ఓట్లు లేవని జిల్లా కలెక్టర్లు నివేదిక ఇచ్చారని విజయసాయిరెడ్డి గుర్తు చేశారు. ఆరు అంశా?లపై తాము సీఈసీకి ఫిర్యాదు చేశామని తెలిపారు. నారా లోకేష్ రెడ్ బుక్ పేరుతో అధికారులపై బెదిరింపులకు దిగుతున్నారన్న విషయాన్ని కూడా ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.టీడీపీ మ్యానిఫేస్టో పేరుతో ఒక వెబ్‌సైట్ పెట్టి తప్పుడు హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలను, ఏపీలో శాసనసభ, పార్లమెంటు ఎన్నికలను ఒకే ఫేజ్ లో పెట్టాలని సీఈసీని కోరామని విజయసాయిరెడ్డి తెలిపారు. జనసేన గుర్తింపులేని పార్టీ అని, దానిని ఎలా అనుమతించారని ఎన్నికల కమిషన్ ను తాము ప్రశ్నించామని విజయసాయి రెడ్డి తెలిపారు. అలయన్స్ పార్టీగా అనుమతించాలన్న టీడీపీ కోరినట్టు ఈసీ అధికారులు తెలిపారన్నారు. జనసేన పార్టీ ఇప్పటి వరకు బీజేపీ అలయన్స్‌గా ఉందని, నిన్న ఈసీకి ఇచ్చిన వినతిలో టీడీపీతో అలయన్స్ పార్టనర్‌గా పేర్కొన్నారని సాయిరెడ్డి చెప్పారు. జనసేన బీజేపీ అలయన్స్ పార్టనర్ లేదా టీడీపీ అలయన్స్ పార్టీనా అనేది స్పష్టం చేయాలన్నారు. జనసేన గుర్తింపు లేని పార్టీ అని, గ్లాస్ గుర్తు సాధారణ చిహ్నామని, కామన్ సింబల్‌ను కొన్ని స్థానాల్లో మాత్రమే పోటీ చేసిన పార్టీకి కేటాయించడాన్ని తాము తప్పు పట్టినట్టు చెప్పారు. తెలంగాణలో ఓటర్లుగా నమోదయిన వారంతా ఇక్కడ కూడా నమోదు చేసుకున్నారని, రెండు చోట్ల ఓటు వేయకుండా నిరోధించాలని తాము ఎన్నికల కమిషన్ ను కోరామని తెలిపారు.

## ప్రయాణికులకు అలెర్ట్, పెరిగిన ఇండిగో విమాన సీట్ల ధరలు




ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో వినియోగదారులకు భారీ షాకిచ్చింది. విమానంలోని ఆయా సీట్ల ధరల్ని భారీగా పెంచింది. దీంతో ఫ్రంట్ రో విండో సీటుకు రూ.2000 చెల్లించాల్సి ఉంటుంది.

ఇండిగో సీట్ల ఎంపిక ఛార్జ్ ఇండిగో అదనపు స్థలాన్ని అందించే 'ఎక్స్‌ఎల్' సీట్లు లెగ్రూమ్ ఆధారంగా వివిధ సీట్ల కేటగిరీల కింద ప్రయాణికులకు సీట్లను అందిస్తుంది. దీంతో పెంచిన మొదటి వరుస ఎక్స్‌ఎల్ సీట్ల ఛార్జీలు ఇప్పుడు రూ .1400 నుండి రూ .2000 వరకు పెరిగాయి. మిడిల్ సీట్లకు రూ.150 నుంచి రూ.2000 వరకు ధరల్ని సవరించింది.కాగా, గతంలో ప్రయాణికుల నుంచి వసూలు చేస్తున్న ఇంధన ఛార్జీని ఉపసంహరించుకున్నట్లు ఇండిగో ఇటీవల ప్రకటించింది. దీంతో టికెట్ ధరలు కనిష్టంగా రూ.300 మేర తగ్గగా.. దూర ప్రాంతాల్ని బట్టి ధర రూ.1000కి పెరిగాయి. అయితే ఇటీవల ఇంధన ధరలు తగ్గడంతో ఇంధన ఛార్జీలను ఉపసంహరించుకుంది.

# కాళేశ్వరంపై జ్యుడిషియల్ విచారణ

(మొదటి పేజి తరువాయి)

చేయాలని ప్రభుత్వం కోరుతోంది. రిటైర్డ్ న్యాయమూర్తులతో విచారణ చేయించడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంది.ఇప్పటికే విజిలెన్స్ అధికారులు తమ పని ప్రారంభించారు. మేడిగడ్డ బ్యారేజీ కుప్పకూలిన ఘటనపై విజిలెన్స్ విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని పలు ఇరిగేషన్ కార్యాలయాల్లో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. జలసౌధలోని తెలంగాణ నీటిపారుదల శాఖ కార్యాలయానికి విజిలెన్స్ అధికారులు వెళ్లి తనిఖీలు చేస్తున్నారు. ఈఎన్సీ మురళీధర్ రావు కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు సోదాలు చేస్తున్నారు. కార్యాలయంలోని రెండు, నాలుగో అంతస్తుల్లో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. హైదరాబాద్ తో పాటు జిల్లా ఇరిగేషన్ కార్యాలయాల్లో 12 ప్రత్యేక విజిలెన్స్ బృందాలతో తనిఖీలు చేపట్టారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ప్రాజెక్టు కార్యాలయాల్లో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్ మెంట్ తనిఖీలు కొనసాగుతున్నాయి. మహదేవ్ పూర్ లోని ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో అధికారుల బృందం రికార్డులు, విలువైన పత్రాలను పరిశీలిస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ, కన్నెపల్లి పంపుహౌస్‌లకు సంబంధించిన కార్యాలయాల్లో అధికారుల బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ఇటీవల మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన మంత్రుల బృందం అక్కడ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చింది. ఈ క్రమంలో విజిలెన్స్ విచారణకు ఆదేశించడం ఆసక్తికర పరిణామంగా మారింది. కాళేశ్వరం అవినీతిపై విచారణ జరిపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఆ తర్వాత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఇదే ప్రకటన చేశారు. ఇటీవల మేడిగడ్డలో మంత్రుల బృందం పర్యటించింది. మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.4600 కోట్లు ఖర్చు చేశామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. పరిశీలన అనంతరం ఒక స్తంభం 1.2 మీటర్ల మేర కుంగిపోయినట్లు తేలింది. మేడిగడ్డ ప్రాజెక్టు ఆగిపోవడంపై విచారణలో దోషులుగా తేలిన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

హైకోర్టు సీజే నుంచి వచ్చే స్పందనను బట్టి కాళేశ్వరంపై తదుపరి విచారణ ముందుకు సాగే అవకాశం ఉంది.మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోవడంపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మంగళవారం నాడు సచివాలయంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. మేడిగడ్డ నుంచి హైదరాబాద్ వరకు ఉన్న పది నీటి పారుదల కార్యాలయాలల్లో విజిలెన్స్ అధికారులు విస్తృత తనిఖీలు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం మేడిగడ్డ విషయంలో సీరియస్‌గా స్పందించిందన్నారు. మేడిగడ్డ, కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ఇచ్చామన్నారు. మేడిగడ్డలో జరిగిన పిల్లర్ల కుంగుబాటుపై సిట్టింగ్ న్యాయమూర్తితో జ్యూడిషియల్ విచారణ జరుపుతామన్నారు. మేడిగడ్డపై క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేశామని చెప్పారు. సిట్టింగ్ జడ్జి విచారణ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# పాలమూరు-రంగారెడ్డిని ఆపొద్దు



మహబూబ్‌నగర్,జనవరి9 :పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం టెండర్లను రద్దు చేయాలనే ఆలోచనను పక్కనపెట్టి ఆ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు టెండర్లను రద్దుచేసి మళ్లీ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, టెండర్లను రద్దుచేసి మళ్లీ పిలువడం ఎందుకో ప్రజలకు చెప్పాలన్నారు. దీనిపై అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. డిజైన్ మార్చకపోయినా, ఆయకట్టు పెంచకపోయినా టెండర్లను ఎందుకు రద్దు చేస్తున్నారని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం కేంద్ర ప్రభుత్వంపై సీఎం ఒత్తిడి చేయాలని సూచించారు. ప్రధాని మోదీతో కేసీఆర్‌కు సత్సంబంధాలు లేకనే ప్రాజెక్టుకు జాతీయ హోదా రాలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని, ఇప్పుడు ఆయన ప్రధానితో సత్సంబంధాలు పెట్టుకొని జాతీయ హోదా ాధించాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సోదరుడు ఆల శశివర్ధన్ రెడ్డి ఇటీవల మరణించిన నేపథ్యంలో అన్నసాగర్ గ్రామంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. గతంలో రేవంత్ రెడ్డి కోర్టు కేసులతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసినా.. తాగునీటి ప్రాజెక్టు కాబట్టి ఆపకుండా రిజర్వాయర్లను పూర్తిచేశామని అన్నారు. ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతులు పొందడంపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని, తద్వారా జాతీయ హోదా వచ్చే అవకాశం ఉంటుందని కవిత సూచించారు. రీటెండర్లంటూ కాలయాపన చేస్తే మరో రెండు పంటలకు నీళ్లు ఆగిపోయే ప్రమాదం ఉందన్నారు. త్వరగా పనులు పూర్తిచేస్తే వచ్చే వర్షకాలంలో నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలో ఏపీ సర్కారు సంగమేశ్వరం వద్ద రాయలసీమ ప్రాజెక్టును నిర్మించే ధైర్యం చేయలేదని, అనుమతిలేని రాయలసీమ ప్రాజెక్టును కేసీఆర్ ఆపారని, రేవంత్ రెడ్డి కూడా ఆ ప్రాజెక్టును కొనసాగించకుండా చూడాలని కోరారు. పక్కనే కృష్ణా నది ఉన్నా కూడా పంటలు పండక ఇక్కడి ప్రజలు వలస వెళ్లే పరిస్థితి ఉండేదని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలమూరు పచ్చబడాల్సిందేనన్న సంకల్పంతో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పనిచేశారని కవిత చెప్పారు.

## విడతలవారీగా రైతుబంధును అమలు

(మొదటి పేజి తరువాయి)

సెక్రటరియేట్ బిజినెస్ రూల్స్ ప్రకారం ఫార్ములా ఈ-రేస్‌కు అనుమతి లేదని భట్టి విక్రమార్క అన్నారు. వాళ్లు ఎవరో హైదరాబాద్‌కు వచ్చి వెళ్లడానికి రూ.100 కోట్లు కట్టాలా అని ప్రశ్నించారు. ఇది బిజినెస్ రూల్స్‌కు విరుద్ధమైనదని భట్టి అన్నారు. ప్రతి పైసా రాష్ట్ర ప్రజల అవసరాల కోసం ఖర్చు చేస్తామని స్పష్టం చేశారు. ఫార్ములా ఈ రేస్ నిర్వహించడం వల్ల ఎలాంటి ఆదాయం ఉండదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఒప్పందం ప్రకారం ప్రభుత్వం ట్రాక్ సదుపాయం కల్పించాలని అన్నారు. గత ప్రభుత్వం ట్రై పార్టీ ఒప్పందాన్ని బై పార్టీ అగ్రిమెంట్ గా మార్చిందని భట్టి ధ్వజమెత్తారు. ఫార్ములా ఈ రేస్ కు సంబంధించి ప్రభుత్వం రూ.110 కోట్లు చెల్లించాలని, ఈ రేస్ కు డబ్బులు చెల్లించి అనుమతులు ఇప్పించాలని ఒప్పందంలో ఉందని తెలిపారు. ఈ రేసింగ్ ఈవెంట్ కు సంబంధించిన వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం విచారణ చేస్తోంది. 2023 ఫిబ్రవరిలో అప్పుడున్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్ ఒడ్డున ప్రత్యేక ఏర్పాట్లతో ఫార్ములా - ఈ రేసింగ్ నిర్వహించింది. ఈ వ్యవహారంలోనే ఐఏఎస్ అరవింద్ కుమార్‌కు ప్రభుత్వం మంళవారం మెమో జారీ చేసింది. ఫార్ములా ఈ రేసుకు సంబంధించిన అప్పుడు కుదిరిన కాంట్రాక్టులోని కొన్ని అంశాలపై పూర్తిగా వివరణ ఇవ్వాలని ప్రభుత్వం ఆ మెమోలో కోరింది. ఫార్ములా-ఈతో త్రైపాక్షిక లాంగ్ ఫోరమ్ ఒప్పందం ఎందుకు నమోదు చేశారో తెలపాలని వివరణ అడిగింది. ప్రభుత్వ అనుమతి లేకుండా రూ.54 కోట్లను హెచ్‌ఎండీఏ నుంచి ఫార్ములా ఈ రేసుకు బదిలీ చేశారనే ఆరోపణలు ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌పై ఉన్నాయి.

## ప్రజలు బిఆర్ఎస్‌ను తిరస్కరించలే



(మొదటి పేజి తరువాయి)

కాంగ్రెస్ పార్టీ మీద జనం విశ్వాసాన్ని కోల్పోయారు. నాటి లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం పాలయ్యింది. ఆ ఎన్నికల్లో అదే ప్రజలు టీడీపీని తిరిగి భారీ మెజారిటీతో గెలిపించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే నిజాయితీ చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి ఉండదు. గత నెల రోజుల ఎన్నికల అనంతర పరిణామాలను పరిశీలిస్తే మరోసారి ఇది రుజువైంది. ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ మీద బీఆర్ఎస్ వత్తిడి తెస్తోంది' అని కేటీఆర్ అన్నారు. ఖమ్మం జిల్లాలో నేతల మధ్య విభేదాలు ఎక్కువ అయ్యాయని.. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు ఓడిపోయామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా అన్నారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇక నుంచి నేతల మధ్య వర్గ విభేదాలు పక్కన పెట్టి రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని.. లేకపోతే పార్టీకి మరింత నష్టం వాటిల్లుతుందని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

## రామా శ్రీనివాస్‌కు నివాళులు అర్పించిన కేటీఆర్, హరీశ్ రావు

హైదరాబాద్ : వరంగల్‌కు చెందిన ప్రముఖ సంఘ సేవకుడు రామా శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ సోమాజిగూడ యశోద దవాఖానలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆం మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ భవన్ నుంచి హుటాహుటిన సోమాజిగూడకు బయలు దేరారు.యశోద దవాఖానకు చేరుకొని రామా శ్రీనివాస్ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. కాగా, శ్రీనివాస్ మోక్షారామా ఫౌండేషన్ పేరుతో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టారు. అమ్మ ఒడి పేరుతో అనాథలు, వృద్ధులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని ఈ సందర్భంగా కేటీఆర్, హరీశ్ రావు స్మరించుకున్నారు.

# శబరిమల యాత్రకు బయలుదేరిన గడ్డపోతారం అయ్యప్ప స్వాములు



పటాన్చెరు జనవరి 9 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)–బీ సంగారెడ్డి జిల్లాజిన్నారం మండలం పరిధిలోని గడ్డ పోతారం జ్యోతి స్వరూప సన్నిధానం అయ్యప్ప స్వాములు పవిత్రమైన 41 రోజు అయ్యప్ప స్వామి దీక్ష కంప్లీట్ చేసుకుని అయ్యప్ప స్వామి సేవ సమాజం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎంపీ శివ శంకర్ గురుస్వామి, జ్యోతి స్వరూప సన్నిధానం యాదగిరి గురుస్వామి గార్ల ఆధ్వర్యంలో సుమారు 30 మంది స్వాములతో ఈరోజు శ్రావణ్ గురు స్వామి ఆసులతో శ్రీనివాస్ చారి సాకారంతో, ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్ర బయలుదేరినారు, ఈ కార్యక్రమంలో భాస్కర్ గురుస్వామి,రమణ గురుస్వామి, ఎన్ఎంఆర్ యువసేన సీనియర్ నాయకులు గడ్డపోతారం శ్రీనివాస్,ఎన్ బాబు,బి ప్రవీణ్,ఎన్ ప్రవీణ్,ఉదయ్ కుమార్,ఎన్ అన్వేష్,భాస్కర్,బాలు నవీన్,సురేష్,సిద్దార్థ, శ్రీకాంత్, తదితరులు అయ్యప్ప స్వాములు సివిల్ స్వాములు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓ.సి.పి.-2 ను సందర్శించిన డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (ఎలక్ట్రికల్)





పెద్దపలిరామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)
ఓ.సి.పి.–2 ఉపరితల గనిని మంగళవారం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) శ్రీ అజయ్ సింగ్ సందర్శించారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఓ.సి.పి.–2 ఉపరితల గనికి సంబంధించిన ఉత్పత్తి మరియు రవాణా వివరాలను, భవిష్యత్తు ప్రణాళికల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎలక్ట్రికల్ విభాగంలో భద్రతా పరంగా తీసుకుంటున్న చర్యలు అడిగి తెలుసుకొని పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఓ.సి.పి.–2 ఉపరితల గనిలో వారు ఉద్యోగం చేసినప్పటి అనుభవాలు పంచుకుని సంతోషం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ సేఫ్టీ జి. యం. సాంబయ్య, ఇంఛార్జి జి. యం. రాధాకృష్ణ, ఏ.జి.యం.లు ఎలిషా, సీతారామం, ప్రాజెక్ట్ అధికారి రాజేందర్, ఏరియా సేఫ్టీ అధికారి వెంకటరమణ, రామారావు,నాగరాజులతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.
–అధికార ప్రతినిధి,
ఆర్జీ –3 %డ% ఏ.పి.ఏ

# మంత్రి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్జీ-3 జిఎం



పెద్దపల్లి:రామగిరిబీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)
తెలంగాణ రాష్ట్ర ఐ.టి. శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారిని మంగళవారం ఆర్.జి.–3 ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎన్. సుధాకర రావు కలిశారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత ఓ.సి.పి–2 ఉపరితల గని విస్తరణ ప్రాజెక్ట్ కు సంబంధించిన సమస్యలను మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా అక్కేపల్లి గ్రామంలో భూ సేకరణ పనులు మరియు బిట్టుపల్లి ఆర్ %డ% ఆర్ కేంద్రం సంబంధించిన వివరాలు మంత్రి గారికి తెలియజేసారు. వారితో పాటు ఏరియా సెక్యూరిటీ అధికారి లక్ష్మీ నారాయణ, ఏరియా ఎస్టేట్స్ అధికారి ఐలయ్య, డిప్యూటీ మేనేజర్ కోల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# మహమ్మదాబాద్ గండి డు మండలాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలు ప్రారంభోత్సవం

– శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి





మహబూబ్నగర్ జనవరి 9 (జనవాహిని న్యూస్ ప్రతినిధి)–బీ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి ఆరుగ్యారెంటీల పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లి వారికి అవగాహన కల్పిస్తూ అన్ని పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది ఇది ఇలా ఉండగా మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలో గల పలు కొత్త గ్రామపంచాయతీలను కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే పలు గ్రామపంచాయతీల భవనాలను ప్రారంభోత్సవం చేశారు అయితే ప్రతి గ్రామపంచాయతీ యందు లంబాడీలను చెంచులను గ్రామాలలో ఉండే మహిళలను ఉద్దేశించి ఈయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి ఒక్క పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని నిరుపేద కుటుంబాలకు ఇండ్లు కూడా ఇస్తామని అలాగే మహిళలకు 2500 మహాలక్ష్మి పథకం ద్వారా అందిస్తామని ప్రతి ఒక్కరు 6 పథకాల కు దరఖాస్తు చేసుకోవాలని చెప్పుకొచ్చారు అంతేగాక చినాయిపల్లి గ్రామపంచాయతీ యందు ఉన్నటువంటి చెంచులకు (%ర్%) ప్రత్యేకంగా ఇందిరమ్మ పథకం ప్రకారం ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మిస్తామని వారికి హామీ కూడా ఇవ్వడం జరిగింది ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం ప్రజల కోసమేనని కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో నాయకులముకాదు ప్రజల సేవకులము అని ఈయన గర్వంగా ప్రజలనుఉద్దేశించి మాట్లాడారు .ఇటి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేయం నారాయణ గండీడు మాజీ ఎంపీపీ శాంతి రంగ్య వైస్ ఎంపీపీ అనురాధ మరియు మండల ఎంపీడీవో శంకర్ నాయక్ మరియు ముతిన్ మరియు సర్పంచులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు గండీడ్ మండలం జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి డిసిసిబి చైర్మన్ మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# చిట్కుల్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్



పటాన్చెరు జనవరి 9 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)–బీ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నీలం మధు ముదిరాజ్ అన్నారు. చిట్కుల్ గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ నిధులతో పలు కాలనీలలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేశామన్నారు. ముఖ్యంగా ప్రజలకు కావలసిన రోడ్లు,డ్రైనేజీల మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతమిస్తూ గ్రామంలో కార్యక్రమాలు నిర్వహించమన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావడమే ధ్యేయంగా ప్రత్యేక ప్రణాళికలను అమలు చేశామన్నారు. గ్రామస్థుల పూర్తి సహాయ సహకరలతో దశల వారిగా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్ని నిర్వహిస్తూ జాతీయస్థాయిలో ఆదర్శ గ్రామంగా నిలబెట్టామన్నారు. గ్రామస్తులు అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమైందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు,నాయకులు, కాలనీవాసులు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ను తిరిగి బాధితునికి అప్పగింత

- యస్.ఐ రామగిరి



పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి, రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల కల్వచర్ల గ్రామానికి చెందిన వైట్ల సాయి దాదాపు నెల రోజుల క్రితం వారి యొక్క మొబైల్ ఫోన్ పోయినది అని %జజు×=% పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసినారు. వారి యొక్క మొబైల్ ఫోన్ను ,(సాంసంగ్) సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి తిరిగి వెంటనే వాటిని స్వాధీనం చేసుకొవడం జరిగినది. వాటిని వెంటనే ఈరోజు మొబైల్ ఫోన్ బాధితులను పిలిచి పోలీస్ స్టేషన్లో అందజేయడం జరిగింది. ఎవరైనా సెల్ఫోన్ పోగొట్టుకున్న ఎడల వెంటనే అట్టి వివరాలను %ఎవఱతీ% ఫోటోలో నమోదు చేస్తే అట్టి ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్లో అందజేయగలరు అని ఎస్ఐ గారు తెలిపారు.

# నారాయణ యజమాన్యం పై డి ఎస్ పి గారికి ఫిర్యాదు చేసిన ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు




జనవాహిని న్యూస్ ( ప్రతినిధి)జనవరి 09కొత్తకోట లోని జి టి.నారాయణ పాఠశాల, ఎల్ జికాన్సెప్ట్ స్కూల్ యజమాన్యం పై జీరో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకొని శిక్షించాలని ఉమ్మడి జిల్లా విద్యార్థుల జీవితాలను కాపాడలని భోగస్ బోనఫైట్స్ దందా ఆరికటాలని మహబూబ్నగర్ డి ఎస్ పి గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు రాము, బంజారాగిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర ఇంచార్జ్ సంతోష్ రాథోడ్, గ్రాడ్యుయేట్ అసోసియేషన్ సెక్రెటరీ భరత్ బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు దోమ వెంకట్, పాలమూరు యూనివార్సిటీ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు పవన్ రెడ్డి, గిరిజన విద్యార్థి సేవ సంఘం రవి రాథోడ్, , గోర్ సేన ఛత్రపతి నాయక్ , మోహన్ నాయక్, మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల కోసం సైబర్ నేరగాలతో జాగ్రత్తగా ఉండాలి

– జిన్నారం మండల ఎంపీపీ రవీందర్ గౌడ్



పటాన్చెరు జనవరి 9 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)–బీ సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన 6 గ్యారంటీ పథకాలను నిర్వహిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే లబ్ధిదార ులంతా దరఖాస్తులు పెట్టుకో వడం జరిగింది కానీ కొంతమంది సైబర్ నేరగాలు ఒకవేళ మీకు ఫోన్ చేసి మీకు ఈ పథకం వచ్చింది ఆ పథకం వచ్చింది మీ ఫోన్ నెంబర్ కు ఓటిపి వస్తుంది అని చెప్పి మీకు తెలియక వారికి అందిస్తే మీరు మోసపోతారని ఎంపీపీ రవీందర్ గౌడ్ తెలిపారు మీకు ఎటువంటి ఓటీపీ రాదని మిమ్మల్ని ఎవరు ఓటీపీ కోసం అడగరని స్వచ్ఛందంగా అధికారుల పర్యవేక్షణలో పథకాల కోసం మీ వద్దకు వచ్చి దర్యాప్తు చేస్తారు కాబట్టి ఎటువంటి ఫేక్ ఫోన్ కాలను సైబర్ నేరగాలను నమ్మవద్దని అలాంటి ఫోన్లు వస్తే వెంటనే ఉన్నత అధికారులకు తెలపాలని జిన్నారం మండల్ ఎంపీపీ రవీందర్ గౌడ్ తెలిపారు సైబర్ నేరగల నుంచి జాగ్రత్తగా ఉండాలని ఒకవేళ మీకు తెలియకపోతే మీకు తెలిసిన వారిని అడిగి తెలుసుకోండి కానీ ఎవరు మోసపోవద్దని ఎంపీపీ రవీందర్ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఏలిము రాక్ ప్రార్థన మందిరం 2వ వార్షికోత్సవ సువార్త పండుగ

– బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి




పటాన్చెరు జనవరి 9 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)–బీపటాన్ చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపల్ పరిధి అంబేద్కర్ కాలనీలోని ఏలిము రాక్ ప్రార్థన మందిరం 2వ వార్షికోత్సవ సువార్త పండుగ క్రైస్తవ సోదర సోదరిమణుల సమక్షంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని,కరుణామయుడు యేసుక్రీస్తు ప్రభువులవారి కృపకు పాత్రుడైన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూపల్లి రాజశేఖర్ రెడ్డి డాక్టర్ రవికుమార్ దైవ సందేశకులు పాస్టర్ జయపాల్ ప్రార్థన మందిర పాస్టర్ చంద్రశేఖర్ అబ్రహాం పాస్టర్, జయరాజ్ పాస్టర్,డేవిడ్ పాస్టర్,సత్య,సంఘ పెద్దలు మరియు క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొనడం జరిగింది.

## గడప గడపలో ఆప్యాయత ప్రజల నుంచి ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డికి అపూర్వ స్వాగతం..



నంద్యాల ప్రతినిధి. జనవరి 9. జనవాహిణి న్యూస్.
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 25వార్డు సాయిబాబా నగర్ లో కౌన్సిలర్ కృష్ణమోహన్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ప్రతి ఇంటి వద్ద ప్రజల నుంచి అపూర్వ ఆప్యాయత దక్కుతోంది. ప్రభుత్వం అందించే పథకాల వివరాలు తెలుసుకుంటున్నందుకు స్థానిక ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. మా సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, మీకు మా ఆశీస్సులు ఉంటాయని దీవిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల తీరును తెలుసుకునే కొత్త ఒరవడికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇప్పటివరకు నంద్యాల నియోజకవర్గంలో ఎన్నడూ జరగనంత అభివృద్ధి జరిగిందని తెలుగుదేశం నాయకులు ఎలక్షన్ సమయంలో మాత్రమే ప్రజలు గుర్తొస్తారని జగనన్న చేసిన సంక్షేమ అభివృద్ధి ప్రజల ముందర కనిపిస్తుందని తెలుగుదేశం నాయకులు గతంలో అభివృద్ధిని గాలికి వదిలేసివారి కార్యకర్తలు వారు జోబులు నింపుకోవడానికి సరిపోయిందని వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయాలకు అతీతంగా కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తూ విద్యా వైద్యానికి పెద్ద పీట వేస్తున్న గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. నంద్యాలలో మరోసారి తెలుగుదేశం జెండా కనుమరుగైపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వార్డు వైసిపి నాయకులు రాగిపోగు శ్రీనివాసులు, మౌలాలి, దస్తగిరి, కబీర్ బ్రదర్స్, కాసిం, హిదైతుల్లా, రమేష్, సల్మాన్, శ్రీను, లక్ష్మీనారాయణ, దస్తగిరి, షేక్షావలి, బాలాజీ, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్ శాదిక్, షహనాజ్, శోభారాణి, చంద్రశేఖర్ రెడ్డి ,జెసిఎస్ కన్వీనర్ దాల్మిల్ అమీర్, లక్ష్మీనారాయణ ,కిరణ్ కుమార్ పార్థుడు, ఆంజనేయులు, జలీల్ భాషా, చింత శ్రీనివాసులు ,శంకర్ నాయక్, రెవిన్యూ అధికారులు మున్సిపల్ సిబ్బంది వార్డు వాలంటరీలు పాల్గొన్నారు.

## డాక్టర్ శరణ్య కు సన్మానం



పెద్దపల్లి: రామగిరి :(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) బహుజన సమాజ్ పార్టీ నియోజవర్గ ఇంఛార్జి జనగామ రవికుమార్‌లి. సావిత్రిబాయి పూలే అవార్డ్ గ్రహీత ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య గారికి సన్మానం లిలి ఈరోజు భారతదేశ తొలి మ హిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంఘ సేవకురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో 03-01-2024 నాడు హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించిన 193వ రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాలలో భాగంగా వివిధ సేవారంగంలో సేవలందించిన మహిళలను సన్మానించడం జరిగింది . దానిలో భాగంగా పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం , కల్వచర్ల గ్రామానికి చెందిన లిప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య గారిని తెలంగాణ పంచాయతీ రాజ్ మంత్రి వర్యులు సీతక్క గారి చేతుల మీదుగా సన్మానం అందుకోవడం జరిగింది.లి ఈరోజు ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య గారినీ సెంటినరి కాలని లోని వారి %ణతీ%. శరణ్య నేచురోపతి క్లినిక్ నందు కలిసి ఈ అవార్డ్ రావడం చాలా సంతోషకరం అని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకుంటూ అభినందనలు తెలుపుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని తెలిపారు. అనంతరం సలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగిరిమండల అధ్యక్షులు రేణు కుంట్ల మల్లేశ్ బేగంపేట సెక్టార్ ప్రధాన కార్యదర్శి కన్నూరి రవి...... పాల్గొన్నారు ..

## పట్టాలు తప్పిన చార్మినార్ ఎక్స్‌ప్రెస్



హైదరాబాద్: నాంపల్లి రైల్వే స్టేషన్‌లో చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం జరిగింది. పట్టాలు తప్పి ఫ్లాట్‌ఫామ్ సైడ్‌వాల్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో సుమారు 50 మంది ప్రయాణికులు గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించారు.
మొ?త్తం మూడు బోగీలు పట్టాలు తప్పగా, ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు.నాంపల్లి చివరి స్టేషన్ కావడంతో డెడ్ ఎండ్ లైన్ చూసుకోకుండా లోకో పైలట్ వెళ్లినట్టు సమాచారం. దీంతో ట్రాక్ మీద నుంచి కిందకి రైలు బోగీలు జరిగాయి. రైలు.. చెన్నై నుంచి హైదరాబాద్ వస్తుంది. ప్రయాణికులు క్షేమంగా ఉన్నారని, కొందరు స్వల్పంగా గాయపడ్డారని దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.

## ఒక 'గే' ఫ్రాన్స్‌కు ప్రధానిగా ఎలా ఎదిగారు?



ఫ్రాన్స్ నూతన ప్రధానిగా గాబ్రియేల్ అటల్ నియమితులయ్యారు. అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తమ ప్రభుత్వంలోని విద్యాశాఖ మంత్రి గాబ్రియేల్ అటల్(35)ను తన కొత్త ప్రధానిగా నియమించారు.యుద్ధానంతర ఫ్రాన్స్‌కు గాబ్రియేల్ అటల్ అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రిగా గుర్తింపు పొందారు.గాబ్రియేల్ అటల్‌కు ముందు లారెంట్ ఫాబియస్ తన 37 ఏళ్ల వయస్సులో అతి పిన్నవయసు ప్రధాని అయ్యారు. 1984లో ఫ్రాంకోయిస్ మిత్రాండ్ ఆయనను ప్రధానమంత్రిగా నియమించారు. తాజాగా ఎలిజబెత్ బోర్న్ స్థానంలో గాబ్రియెల్ నియమితులయ్యారు. గాబ్రియేల్ అటల్ బహిరంగంగా తాను స్వలింగ సంపర్కుడినని (గే) ప్రకటించుకున్నారు.గాబ్రియేల్ అటల్ 2018లో మాక్రాన్ ప్రభుత్వంలో జూనియర్ మంత్రిగా ఉన్నప్పుడు చర్చల్లో నిలిచారు. ఆ సమయంలో అటల్.. మాక్రాన్ మాజీ రాజకీయ సలహాదారు స్టెఫాన్ సెజోర్న్‌తో సంబంధం ఏర్పరుచుకున్నారు. గాబ్రియేల్ అటల్ మాజీ క్లాస్‌మేట్ ఈ విషయాన్ని వెల్లడించారు.

## కార్మికులకు దుప్పట్ల పంపిణీ






పెద్దపల్లి:రామగిరి (,జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)
రామగిరి మండలం సెంటనరీ కాలనీలో నేడు భవన నిర్మాణ కార్మికుల సమైక్య సంఘం జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి తన సొంత ఖర్చులతో వలస కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. తద్వారా స్వామి మాట్లాడుతూ..... తమ ప్రాంతాలలో ఉపాధి లేక పొట్టకూటికోసం వలస వచ్చిన కార్మికులు చిన్నచిన్న కుటీరాలు నిర్మించుకొని నివాసం ఉంటున్నారని, వీరికి తగు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు, వీరిని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలన్నారు. వీరికి తాగునీరు, కరెంట్, మరుగుదొడ్ల, సౌకర్యం కల్పించారన్నారు. నిర్మాణ కార్మికులందరూ లేబర్ ఇన్సూరెన్స్ కార్డు తీసుకోవాలన్నారు. కార్డు ద్వారా కలిగే ప్రయోజనాలను కార్మికులకు వివరించారు ఈ కార్యక్రమంలో నాయకులు బైరి శంకర్, వెంగళ రాములు, లక్ష్మయ్య, పాల్గొన్నారు

## విశ్వహిందూ పరిషత్ భవనానికి ఒక లక్షరూపాయలు విరాళం..

### - నంద్యాల బీజేపీ కన్వీనర్ అభిరుచి మదు.



నంద్యాల ప్రతినిధి. జనవరి 9. జనవాహిణి న్యూస్.స్థానిక నంద్యాల పట్టణంలోని విశ్వహిందూ పరిషత్ భవనానికి ఒక లక్ష రూపాయలు విరాళాన్ని నంద్యాల బీజేపీ కన్వీనర్ అభిరుచి మదు అందించారు. టెక్కె సమీపంలోని భరత మాత గుడి సమీపంలో నిర్మాణంలో వున్న విశ్వహిందూ పరిషత్ భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన భవన నిర్మాణానికి తన వంతు సహకారం విరాళాన్ని అందించారు.
హిందువులు సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి ఇబ్బందులు వుండేవి, విశ్వహిందూ, బజరంగ దల్ అధ్వర్యంలో భవన నిర్మాణం చేపట్టారు. తన వంతు సహాయంగా లక్ష రూపాయల నగదును విశ్వహిందూ,భజరంగ్ దళ్ సభ్యులకు అందజేశారు.

## కాటారం మండల కేంద్రంలో పలు కుటుంబాలను పరామర్శించి, ధైర్యం చెప్పిన శ్రీ చల్ల నారాయణ రెడ్డి మంథని





:కటారం(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)??కాటారంకి చెందిన దుర్గం తిరుపతి కుమారుడు సిద్దు ఇటీవలే అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.అడ్డూరి చంటయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పడం జరిగింది.

## నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి ఐదు లక్షలు విరాళం..



నందవరం. జనవరి 9. జనవాహిణి న్యూస్. బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధి కొరకు, కడప జిల్లా ప్రొద్దుటూరు వాస్తవ్యులు పల్లా రవీంద్ర బాబు, తండ్రి పల్లా శేషయ్య గార్లు ఆలయ అభివృద్ధి కొరకు ఐదు లక్షల రూపాయలు నగదును ఆలయ కార్య నిర్వహణ అధికారి గారికి అందించారు.

# ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయాలి. సీపీఎం




హాలియా
ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా ఆరు గ్యారెంటీ లను కచ్చితంగా అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ కోరారు. మంగళవారం నిడమానూరు లో %జూవీ% పార్టీ కార్యాలయం లో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం కుటుంబ పాలనతో విసిగిపోయిన ప్రజలు, సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజల తిరస్కారానికి గురైందని ఆయన అన్నారు. కాంగ్రెస్ విధానాల కన్నా, ఆ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో కన్నా, కెసిఆర్ నియంతృత్వ, రాచరిక పాలన కాంగ్రెస్ కు కలిసి వచ్చిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ అమలుపరుస్తున్న ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేక చర్చ ప్రారంభమైందని, సరైన విధి విధానాలు రూపొందించి పథకాల అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత బంధు, గృహలక్ష్మి గత ప్రభుత్వం ప్రకటించి మంజూరు చేసిన లిస్టును గ్రౌండింగ్ చేసి విడుదల చేయాలని అన్నారు. రబి సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతులకు పెట్టుబడి సాయం ఇంకా అందలేదని, వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని రైతులను ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రెండు లక్షల రుణమాఫీని వెంటనేఅమలు చేయాలని,ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ఆయన కోరారు. ప్రజాపాలనలో భాగంగా వచ్చిన దరఖాస్తులన్నిటిని పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు,రేషన్ కార్డులు,పెన్షన్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఎన్నికలు, గెలుపు ఓటమిలు లక్ష్యం కాకుండా సిపిఎం ప్రజల పక్షాన, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, భవిష్యత్తులో కూడా పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, సిపిఎం సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి,మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురవయ్య, నలబోతు సోమయ్య, మలికంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్, కోదండ చరణ్ రాజు, పాలోజి సుదర్శన్,ముత్యాల కేశవులు, భాష పాక సైదులు, మెరుగు రాములు.తదితరులు పాల్గొన్నారు.

# ఘనపూర్ నియోజకవర్గం లోని తాటికొండ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

**వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**



హనుమకొండ
ఘనపూర్ నియోజకవర్గం లోని తాటికొండ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ వరంగల్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ మాధవరావు టి ఎస్ ఆర్ టి సి ని కలసి వినతి పత్రం అందజేశారు. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ తాటికొండ గ్రామానికి గత 35 సంవత్సరాల నుంచి బస్సు సౌకర్యం ఉండేదని కానీ గత 6 నెలల నుండి బస్సు సౌకర్యం లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని తాటికొండ గ్రామ జనాభా సుమారు 7000 వరకు ఉంటుందని అదేవిధంగా దీని పక్కన కొత్తపల్లి గ్రామంలో 2000 మంది గ్రామస్తులు ఉన్నారని కాబట్టి గ్రామస్తులకు బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని రామకృష్ణ అన్నారు.
అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళకు ఇచ్చే ఉచిత బస్సు సౌకర్యము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రజలు మరియు ఉచిత బస్సు ప్రయాణం వినియోగించుటకు ఉపయోగపడుతుందని బస్సు సౌకర్యం లేని ప్రతి గ్రామంలో కూడా బస్సులను ఏర్పాటు చేయాలని అన్నారు.

# రామలింగేశ్వర స్వామి గుడి చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన గుత్త శేఖర్ రెడ్డిని సన్మానించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్ సర్వేలు గ్రామం ప్రజల సమక్షంలో రామలింగేశ్వర స్వామి గుడి చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన గుత్త శేఖర్ రెడ్డిని సన్మానించిన కార్యక్రమంలో భాగంగా మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సార్ శాలువాతో సత్కరించి మరియు సర్వేల్ కాంగ్రెస్ పార్టీ తరఫు గుత్త శేఖర్ రెడ్డి గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు..

# సీఎం రేవంత్ రెడ్డి చొరవతో... ప్రజావాణి కార్యక్రమం ద్వారా రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో కానిస్టేబుల్ భార్యకు ఉద్యోగం



రాచకొండ పోలీసు కమిషనరేట్/
అంబర్ పేట పోలీసు హెడ్ హెడ్ క్వార్టర్స్ లో సొంగా శేఖర్ విధులు నిర్వర్తిస్తూ 2021 సెప్టెంబర్ 30న రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. అతని భార్య సత్యలత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందడంతో స్థానికత కారణం చూపుతూ రెండేళ్లుగా ఆమెకు ఉద్యోగం ఇవ్వడానికి గత ప్రభుత్వం నిరాకరించగా, బాధితులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి తమ కుటుంబ దీనస్థితిని తెలపగా, సత్వరమే స్పందించిన ముఖ్యమంత్రి మానవతా దృక్పథంతో నిబంధనలు సడలించి ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర డీజీపీ, రాచకొండ సిపి లకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం డిజిపి గారు రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇవ్వవలసినదిగా సిపి రాచకొండ గారికి ఉత్తర్వులు జారీ చేయగా, సిపి రాచకొండ గారు రాచకొండ పోలీసు కమిషనర్ కార్యాలయములో జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది. ప్రత్యేకంగా నిబంధనలు సడలించి ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగంలో సమర్ధవంతంగా నీతి, నిజాయితీతో పనిచేయాలని, భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని కమిషనర్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ శేఖర్ కుటుంబ సభ్యులు మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి, డీజీపీ గారికి, సిపి రాచకొండ గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రా రెడ్డి, దివంగత కానిస్టేబుల్ శేఖర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మూడు రోజులకు ఒక టాటా స్టార్‌బక్స్




ముంబై: టాటా కన్జ్యూమర్, స్టార్‌బక్స్ జాయింట్ వెంచర్ కంపెనీ టాటా స్టార్‌బక్స్ (కాఫీ ఔట్‌లెట్స్) భారీ విస్తరణ ప్రణాళికలను ప్రకటించింది. ప్రతి మూడు రోజులకు ఒక కొత్త స్టోర్‌ను ప్రారంభించనున్నట్టు తెలిపింది.2028 నాటికి దేశవ్యాప్తంగా తమ నిర్వహణలోని స్టోర్లను 1,000కి పెంచుకోవాలనే లక్ష్యంతో ఉన్నట్టు ప్రకటించింది. స్థానిక భాగస్వాములకు నైపుణ్య శిక్షణతో ఉపాధి కల్పించడం, కొత్త స్టోర్ల ప్రారంభంతో కస్టమర్లకు మెరుగైన అనుభవాన్ని అందించడం, ప్రపంచవ్యాప్తంగా స్టార్‌బక్స్ కస్టమర్లు భారత కాఫీ రుచులను ఆస్వాదించేలా ప్రోత్సహించడం తమ విధానంలో భాగంగా ఉంటాయని వెల్లడించింది.ఇరు సంస్థలు 2012లో చెరో సగం వాటాతో కూడిన జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయడం గమనార్హం. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 54 పట్టణాల్లో 390 స్టోర్లను నిర్వహిస్తూ, 4,300 మందికి ఉపాధి కల్పిస్తోంది. 2028 నాటికి వెయ్యి స్టోర్ల లక్ష్యాన్ని సాధించేందుకు వీలుగా ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లోకి విస్తరిస్తామని, ఎయిర్‌పోర్టుల్లోనూ స్టోర్లను ప్రారంభిస్తామని, ఉద్యోగుల సంఖ్యను 8,600కు పెంచుకుంటామని ప్రకటించింది.

# తుంగపాడు గ్రామంలో అయోధ్య రామయ్య అక్షింతలు గడపగడపకు పంపిణీ చేసిన సర్పంచ్ దండిగా అలివేలు నరసింహా





నాంపల్లి/జనవరి 09
నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండలం లోని తుంగపాడు గ్రామంలో మంగళవారం అయోధ్య రామయ్య అక్షింతలు గడపగడపకు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ దండిగా అలివేలు నరసింహఅయోధ్యలో నిర్మాణం జరుగుతున్న శ్రీరాముని దివ్య భవ్య మందిర ప్రారంభోత్సవం జనవరి 22-.2024న జరగనున్న నేపథ్యంలో ఈ వేడుకలు పురస్కరించుకొని దేశంలోని ప్రతి హిందూ కుటుంబానికి అయోధ్యలోని బాల రాముని పూజలో ఉపయోగించిన అక్షింతలు రామాలయ చిత్రపటం చేర్చాలని శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ నిర్ణయించింది ఇందులో భాగంగా అయోధ్య నుండి నాంపల్లి మండలానికి అయోధ్య రామయ్య అక్షింతలు చేరుకున్నాయి మంగళవారం రోజు తుంగపాడు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో డప్పు చప్పులతో బ్యాండ్ బాజాలతో డీజే పాటలతో గడపగడపకు అక్షింతలు పంచే కార్యక్రమం ఈరోజు జరిపించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దండిగా అలివేలు నరసింహ. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పులకరం యాదయ్యనేతల సత్యనారాయణ (బన్నీ). నేతల రాజు నేతల నరేందర్. గ్రామ ప్రజలు. యూత్ సభ్యులు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు

# వత్తిడి నివారణకు వనభోజనాలు

**టి ఎస్ ఆర్టీసీ నల్లగొండ రీజనల్ మేనేజర్ శ్రీదేవి**



భువనగిరి
నిత్యం ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ఎంతో శారీరక మానసిక వత్తిడికి గురవుతున్నారని, ఆ వత్తిడిని నివారించడానికి ఇలాంటి వనభోజనాలు, క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని నల్లగొండ రీజనల్ మేనేజర్ ఎస్. శ్రీదేవి అన్నారు. మంగళవారము ఆమె యాదగిరిగుట్ట డిపో పరిధిలోని ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులతో కలిసి వనభోజనాలు, క్రీడల కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగులను , కార్మికులను ఉత్తజపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు అందరి ఉద్యోగుల కంటే ఎక్కువగా వత్తిడికి గురవుతారని ఆమె అన్నారు. ఇలాంటి వనభోజనాలు,
క్రీడలు, వారికి ఉపశమనం కల్గిస్తాయని ఆమె అన్నారు. యాదగిరిగుట్ట డిపో పరిధిలో ఉన్న కార్మికులు, ఉద్యగులతో కలిసి ఆమె వనభోజనాలు చేసారు. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బి. శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ ఎం. హుస్సేన్, ఎం ఎఫ్, ఏడీసీ, ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# వికారాబాద్-కృష్ణారైల్వే లైన్‌కు ప్రణాళికలు సిద్ధం చేయండి

హైదరాబాద్: వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు.మంగళవారం సచివాలయంలో సీఎంను అరుణ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే లైన్ల అభివృద్ధి, కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుపై ఈ సమావేశంలో చర్చించారు.గతంలో ప్రతిపాదించిన వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ అభివృద్ధిపైనా సమావేశంలో చర్చ జరిగింది.

# అమ్మా.. జాగ్రత్త!



కడుపులో మరో జీవం పెరుగుతున్న దశలో.. కాబోయే తల్లి తనతో పాటు, పసికందు ఆరోగ్యాన్నీ దృష్టిలో ఉంచుకోవాలి. కాన్పు సజావుగా జరిగేందుకు శరీరానికి కొంతమేర కదలికలు అవసరమైనా, ఎక్కువ శ్రమతో కూడిన పనులకు మాత్రం దూరంగా ఉండాల్సిందే.

బరువులు మోయొద్దు అని పెద్దలు చెప్పే మాట శాస్త్రీయమే. బరువైన వస్తువులను మోయడం, అటూ ఇటూ జరపడం వల్ల నడుము, వెన్నె ముకకు గాయం కావచ్చు. అప్పటికే జారి ఉన్న పెల్విక్ కండరాలు ఇంకాస్త దెబ్బతినవచ్చు.

- ఎక్కువసేపు నిలబడే ఉండటం వల్ల కాళ్ల వాపులతో పాటు, నడుము నొప్పి వచ్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా మార్నింగ్ సిక్‌నెస్, నిస్సత్తువ ఉన్నవారు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి.
- బట్టలు ఉతకడం లాంటి పనులను పూర్తిగా ఒంగిపోయి చేయకూడదు. పొట్ట మీద బరువు పడటం వల్ల, ఈ భంగిమ గర్భిణికి శ్రమ కలిగిస్తుంది. సయాటిక్ నెర్వ్ మీద ఒత్తిడి పెరుగుతుంది.
- ఎత్తు ఎక్కడం, అది కూడా ఏదైనా బరువైన వస్తువును పట్టుకుని ఎక్కడం ఏమంత క్షేమం కాదు. గర్భంతో ఉన్నప్పుడు శరీర సమతుల్యత భిన్నంగా ఉంటుంది. కాబట్టి త్వరగా అదుపు తప్పే ప్రమాదం ఉంది.
- ఈ సమయంలో పెంపుడు జంతువుల వ్యర్థాలు శుభ్రం చేయడం కూడా మంచిది కాదు. వాటిలోని బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకు దారితీసి.. కడుపులోని బిడ్డ ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు.

# నడివయసు గుండె!



గుండెపోటుతో అర్ధంతరంగా తనువు చాలిస్తున్నవారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. కదలికలు లేని జీవనశైలి, పోషకాలు కరువైన ఆహారం ఇందుకు ముఖ్యకారణాలు. వాటి విషయంలో జాగ్రత్త పడుతూనే మరో రెండు అంశాల మీద కూడా దృష్టి సారించాలని సూచిస్తున్నారు నిపుణులు.గుండెపోటుతో అర్ధంతరంగా తనువు చాలిస్తున్నవారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. కదలికలు లేని జీవనశైలి, పోషకాలు కరువైన ఆహారం ఇందుకు ముఖ్యకారణాలు. వాటి విషయంలో జాగ్రత్త పడుతూనే మరో రెండు అంశాల మీద కూడా దృష్టి సారించాలని సూచిస్తున్నారు నిపుణులు. అవే.. అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్. ఈ విషయాన్ని నిర్ధరించేందుకు ఇంగ్లండ్ శాస్త్రవేత్తలు ఓ సర్వే చేపట్టారు.ఇందుకోసం లక్షమంది ఆరోగ్య స్థితిగతులను పరిశీలించారు. చెడు కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు బాధితులు త్వరగా గుండె జబ్బుకు లోనయ్యే ప్రమాదం ఉన్నట్టు తేలింది. అందులోనూ యాభై అయిదేండ్లకు మునుపే ఈ రెండు లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం అశ్రద్ధ చేయకూడదని హెచ్చరించారు.

# వైద్య సేవలకు జాతీయ గుర్తింపు

- ఒక్కో సెంటర్‌కు 9లక్షల ప్రోత్సాహకం

- మరో రెండు కేంద్రాల ఎంపికకు కసరత్తు



రాజన్న సిరిసిల్ల, దవాఖానల్లో వైద్య సేవలే కాకుండా మౌలిక సౌకర్యాలుంటేనే ఎన్‌క్వాస్ సర్టిఫికెట్ గుర్తింపు వచ్చే చాన్స్ ఉండగా, గత కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతోపాటు జిల్లా ఏరియా దవాఖానల్లో ఖరీదైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి.ఈ క్రమంలో నేషనల్ హెల్త్ సిస్టమ్ రిసోర్స్ సెంటర్ (ఎన్‌హెచ్‌ఎస్ఆర్సీ) నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను చేరుకున్నందుకుగాను ఇటీవలే జిల్లాలో కోనరావుపేట, బోయినపల్లి, విలాసాగర్, తంగళ్లపల్లి, నేరెళ్ల, కొదురుపాక, సిరిసిల్ల అర్బన్‌లో పీఎస్‌నగర్ ఆరోగ్య కేంద్రాలు ఎన్‌క్వాస్ సర్టిఫికెట్‌కు ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎన్‌క్వాస్ సర్టిఫికెట్లను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులకు ఇటీవలే అందించింది. అయితే సర్టిఫికెట్‌తో ఒక్కో సెంటర్‌కు ఏడాదికి 3లక్షల చొప్పున మూడేళ్లపాటు 9లక్షల ప్రోత్సాహక నిధులు రానున్నాయి.ఈ నిధులతో ఆయా దవాఖానల్లో మరిన్ని వసతులు సమకూర్చుకునే అవకాశం రాగా, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే గంభీరావుపేట మండలం లింగన్నపేట, వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట పీహెచ్‌సీలకు కేంద్రం సర్టిఫికెట్ ఇచ్చే అవకాశం ఉన్నదని, ఈ మేరకు సంకేతాలు అందినట్లు వైద్యాధికారులు చెబుతున్నారు.

# పాఠశాలలలో, పిల్లలకు ఆరోగ్య పరీక్షలు

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ

వరంగల్,: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ అధ్యక్షతన అనిమీయ ముక్తి భారత్ సమన్వయ సమావేశాన్ని విద్యాశాఖ అధికారిని వాసంతితో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డిఎంహెచ్ఓ మాట్లాడుతూజాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం ద్వారా, రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమాన్నిఆర్ బి ఎస్ కె వైద్య అధికారులు మరియు సిబ్బందితో కలిసి అన్ని పాఠశాలలో, పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు ఉచితంగా అందజేయడం జరుగుతుందని, ఆరోగ్య సమస్యల తీవ్రతను బట్టి జిల్లా ఆసుపత్రులకు పంపించడం జరుగుతుందని తెలిపారు, ఇవే కాకుండా ప్రతి సంవత్సరం రెండుసార్లు పిల్లలకు నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలను నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ద్వారా పిల్లలందరికీ ఆరోగ్య సిబ్బందిచే మింగించడం జరుగుతుందని, తద్వారా పిల్లల్లో



రక్తహీనతను, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడం, విద్య పట్ల శ్రద్ధ కలిగించడం, హాజరు శాతాన్ని పెంచడం జరుగుతుందని, రానున్న రోజుల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి నుంచి 12వ తరగతి పిల్లలందరికీ అనీమియా ముక్త భారత్ కార్యక్రమాల ద్వారా రక్తహీనత నిర్మూలన కొరకు వీక్లీ ఐరన్ ఫోలిక్ టాబ్లెట్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు రక్తహీనత కు సంబంధించిన హిమోగ్లోబిన్ శాతాన్ని తెలుసుకోవడం కొరకు హిమోగ్లోబిన్ డిజిటల్ మీటర్ ద్వారా రక్త పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖ వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయంతో కార్యక్రమంలో పాలుపంచుకొని వైద్య ఆరోగ్య సిబ్బందికి తోడ్పడు అందించాలని తెలిపారు. అనంతరం విద్యాశాఖ అధికారిని శ్రీమతి వాసంతి గారు మాట్లాడుతూ ఆరోగ్యశాఖ చెప్పిన విధంగా సమన్వయంతో పాఠశాలలకు వచ్చే 8 తరగతి నుండి 12వ తరగతి పిల్లలందరికీ అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమాలో హిమోగ్లోబిన్

రక్తహీన సంబంధించిన హిమోగ్లోబిన్ డిజిటల్ మీటర్ ద్వారా పిల్లలందరికీ పరీక్షలు నిర్వహించే విధంగా మా విద్యాశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ కూడా సహకరిస్తారని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ ,ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మిషన్ హాస్పిటల్ స్థలం కబ్జాకు యత్నం

## ఉద్యోగులను గెంటివేసి, సామాన్లు బయట పడేసిన వైనం - న్యాయం చేయాలని రోడ్డెక్కిన బాధితులు

హనుమకొండ వందేళ్ల చరిత్ర ఉన్న హనుమకొండలోని మిషన్ హాస్పిటల్ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు. రూ.కోట్ల విలువైన 12 ఎకరాల ప్రభుత్వ భూములను కాజేసేందుకు క్వార్టర్స్‌లో ఉంటున్న తమను వెళ్లగొట్టారని బాధితులు గనిపాక హేమలత, విజయలక్ష్మి సోమవారం ఆవేదన వ్యక్తంచేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మిషన్ హాస్పిటల్‌లో పనిచేసిన ఉద్యోగులకు అందులోనే ఉండేందుకు క్వార్టర్స్ నిర్మించి ఇవ్వగా, 40 ఏళ్లుగా అందులోనే ఉంటున్నామని చెప్పారు. సేవ చేయడానికి వచ్చి ఆక్రమిస్తున్నారని వారు ఆరోపించారు. క్వార్టర్స్‌లో ఉంటున్న ఉద్యోగులకు ముందస్తు సమాచారం లేకుండా ఇంటి సామగ్రి బయటపడేసి, గెంటివేశారని వాపోయారు.భూములు కబ్జా కాకుండా 2014లో ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ కాపాడారని, ఇప్పుడు కొంతమంది స్వార్థం కోసం మళ్లీ తమను వెళ్లగొడుతున్నారని వారు కన్నీటిపర్యంతమయ్యారు. ఇక్కడే పుట్టి, పెరిగామని తమ తల్లిదండ్రులు ఇందులోనే దోబీలుగా పనిచేశారని తమకు ప్రత్యామ్నాయం చూపకుండా అకారణంగా పంపించేసి భూములను లాక్కోవాలని చూస్తున్నారని వారు మండిపడ్డారు. 2014లో చర్చి సభ్యులు మిషన్ హాస్పిటల్‌ను తీసుకుని ట్రస్ట్ ఏర్పాటు చేసి నడిపిస్తున్నారని, వారికి ఎలాంటి సంబంధం లేకున్నా హాస్పిటల్‌ను మళ్లీ నడిపిస్తున్నారని, ఇందులో పనిచేసే



సివిల్ ఇంజినీర్, డ్రైవర్ దౌర్జన్యం చేస్తూ దుర్భాషలాడుతున్నారని ఆరోపించారు. నర్సుగా ఇక్కడ రూ.9వేలకు పనిచేశామని ఎలాంటి ఉద్యోగ భద్రత కల్పించకుండా ఇక్కడినుంచి వెళ్లిపోవాలని బయటకు గెంటేశారని ఆవేదనతో చెప్పారు.

# వైద్యవిద్యార్థి సైఫ్ సస్పెన్షన్ కొనసాగింపు

- కోర్టు ఆదేశానుసారం పునఃవిచారణ చేపట్టిన యాంటీ ర్యాగింగ్ కమిటీ
- జూన్ 8వ తేదీ వరకు సస్పెన్షన్ ఉత్తర్వులు పొడిగింపు

వరంగల్,: కాకతీయ మెడికల్ కళాశాల పీజీ మొదటి సంవత్సరం అనస్థీ షియా విద్యార్థిని ధరావత్ ప్రీతి ఆత్మహత్య కేసు విచారణలో యాంటీ ర్యాగింగ్ కమిటీ సోమవారం పునఃవిచారణ జరిపి సైఫ్ సస్పెన్షన్ కొనసాగించాలని నిర్ణయించింది. ప్రీతిని వేధించాడని సెకండియర్ అనస్థీషియా విద్యార్థి సైఫ్ అలీపై వచ్చిన ఆరోపణల్లో వాస్త వం ఉందని నమ్మిన కమిటీ గతంలో తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ సస్పెన్షన్ సరైనదిగా మరోమారు తీర్మానించింది. తాను రి మాండ్‌లో ఉన్న సమయంలో యాంటీ ర్యా గింగ్ కమిటీ తనను విచారించకుండానే తీర్మా నం చేసినట్లు సైఫ్ అలీ హైకోర్టులో తెలియజేయడంతో న్యాయమూర్తి నిందితుడిని సైతం విచారించి తగు తీర్మానం చేయాలని సూచి స్తూ ఆదేశాలు జారీ చేయడంతో పునఃవిచారణ చేపట్టారు. మొదటిసారి విచారణకు హాజ రు కాకపోవడంతో వాయిదా వేసి, మరో అవకాశాన్ని కల్పించింది. సోమవారం మరోసారి నిందితుడి తరఫు లాయర్ ముందే విచారించి న కమిటీ గతంలో చేసిన తీర్మానం సరైనదేనని తేల్చుతూ మరో తీర్మానం చేసింది. దాంతో పాటుగా కోర్టు ఉత్తర్వుల అనంతరం విచారణకు హాజరుకాకుండా విధులకు హాజరైన 97 రోజుల కాలాన్ని సైతం కలుపుకొని 2024 జూన్8వ తేదీ వరకు సస్పెన్షన్ కాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కేఎంసీ ప్రిన్సిపా ల్ మోహన్‌దాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గడచిన 24 గంటల్లో 475 కేసులు

## : ఆరుగురు మృతి



న్యూఢిల్లీ ,: దేశవ్యాప్తంగా కరోనా విజృంభిస్తోంది. గడచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 475 కొత్త కరోనా కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశఖ మంగళవారం వెల్లడించింది. అత్యధికంగా కర్ణాటకలో సోమవారం 279 కరోనా కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్రలో 61, కేరళలో 54 కేసులు వెలుగులోకి వచ్చినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. కరోనా వల్ల నిన్న ఒక్కరోజే ఆరుగురు మృతి చెందారు. కర్ణాటకలో ముగ్గురు, చత్తీస్‌గఢ్‌లో ఇద్దరు, అస్సాంలో ఒకరు కరోనా వైరస్‌కి బలయ్యారు. దీంతో కరోనా ప్రారంభం నుంచి ఇప్పటివరకు మరణించిన వారి సంఖ్య 5,33,402కి చేరింది. ప్రస్తుతం దేశంలో 3,919 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఇక రికవరీ రేటు 98.91 శాతం, మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. కరోనా నియంత్రణా చర్యల్లో భాగంగా ఇప్పటివరకూ కేంద్ర ప్రభుత్వం 220.67 కోట్ల వ్యాక్సిన్ డోసులు పంపిణీ చేసినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది.

# నూతన కలెక్టర్ ని కలిసిన వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు



సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ క్రాంతి వల్లూర్ ను వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగ సంగం రాష్ట్ర అధ్యక్షులు భరత్ సత్యనారాయణ ఆర్గనైజన్ సెక్రటరీ టి ప్రభు జిల్లా అధ్యక్షులు ఎం బాలరాజు ఉపాధ్యక్షులు టి సుధాకర్ జనరల్ సెక్రెటరీ పి ఉమాకాంతులు కలెక్టర్ ని కలసి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు భరత్ సత్యనారాయణ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులు కొన్ని సమస్యలతో సతమతమవుతున్నారని సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కోరారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ముందున్నారని తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న ఆరోగ్య పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తున్న విషయాన్ని కలెక్టర్కు వివరించారు.

# నేడు ఉచిత వైద్య శిబిరం

జయశంకర్ భూపాలపల్లి జయశంకర్ భూపాలపల్లి లో బుధవారం రోజు మెడికేర్ జనరల్ హాస్పిటల్ మరియు కొలంబో మెడికల్ కాలేజ్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ కుసుమ శ్యాంప్రసాద్ తెలిపారు. ఈ బయటే శిబిరానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ గౌడ్ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్లు

ఆయన తెలిపారు.ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గుండె జబ్బులు ఎముకలు కీళ్లు మోకాళ్ళ నొప్పులు కంటి సమస్యలు గర్భిణీలకు చికిత్సలు గర్భ సంబంధిత వ్యాధులకు అన్ని రకాల స్పెషలిస్ట్ వైద్యుల పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ శిబిరం కే కే ఎం ఎస్ ప్రసాద్ హాస్పిటల్ జయశంకర్ కాలనీ హిందుస్థాన్ పెట్రోల్ బంక్ పక్కన భూపాలపల్లిలో శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.




## ఫిక్స్‌డ్ డిపాజిట్లపై భారీ ఆదాయం..

తక్కువ ఆదాయం, ఎక్కువ రిస్కు ఉంటే స్కీమ్‌లలో ఎవరూ పెట్టుబడి పెట్టాలని కోరుకోరు. ఇలాంటి సమస్యలు లేకపోవడంతోనే భారతదేశంలో బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఎక్కువ పాపులర్ అయ్యాయి. ముఖ్యంగా నష్టభయం వద్దనుకునే వారికి, ఎమర్జెన్సీ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని భావించే వారికి ఎఫ్‌డీలు బెస్ట్ ఆప్షన్‌గా చెప్పవచ్చు. నిర్దిష్ట సమయానికి హామీతో కూడిన వడ్డీ ఆదాయం, లిక్విడిటీ ఉండటమే ఇందుకు కారణం.ప్రస్తుతం అన్ని రకాల బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్‌లను, బోలెడు ఆప్షన్లను ఆఫర్ చేస్తున్నాయి. పెట్టుబడిదారులు తమ ఆర్థిక లక్ష్యాలు, అవసరాలకు సరిపోయే స్కీమ్‌ను సెలక్ట్ చేసుకోవచ్చు. ఇటీవల ఫిన్‌టెక్ కంపెనీ




బ్యాంక్‌బజార్, టర్మ్ డిపాజిట్ హోల్డింగ్ పీరియడ్ ఆధారంగా.. 3 ఇయర్స్ టర్మ్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌లకు సంబంధించిన టాప్ బ్యాంకుల లిస్టును రూపొందించింది.

## త్వరలో అమెజాన్ రిపబ్లిక్ డే సేల్.. ఆఫర్లివే..!




ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ భారీ ఆఫర్లతో సేల్‌కు సిద్ధమైంది. 'గ్రేట్ రిపబ్లిక్ డే సేల్' పేరిట తాజాగా దీన్ని ప్రకటించింది.

ఇందులో మొబైల్‌ఫోన్లు, ఫోన్ యాక్సెసరీలు, స్మార్ట్‌వాచ్, ల్యాప్‌టాప్‌లతోపాటు ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై పెద్ద ఎత్తున డిస్కౌంట్ ఇవ్వనుంది. ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు, ఈఎంఐ లావాదేవీలపై 10 శాతం డిస్కౌంట్ కూడా పొందొచ్చని అమెజాన్ తెలిపింది. ఎప్పటిలానే ప్రైమ్ మెంబర్లకు ముందే సేల్ మొదలుకానుంది. సేల్‌లో భాగంగా అందించే డిస్కౌంట్లు, డీల్స్‌లను ప్రైమ్ మెంబర్లు అందరి కంటే ముందుగా పొందొచ్చు.

అమెజాన్ రిపబ్లిక్ సేల్ తేదీలు ప్రకటించలేదు. కానీ, కొన్ని టెక్ వెబ్‌సైట్లు జనవరి 14 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నాయి. ఇక మొబైల్ ఆఫర్ల విషయానికొస్తే.. ఐఫోన్ 13 (%ఆ్పష్ట్రశీఅవ% 13 )ను ఈ సేల్‌లో తక్కువ ధరకే విక్రయించనుంది. దీని ఎమ్మార్పీ రూ.59,999 కాగా.. ప్రస్తుతం 52,999కే ఫోన్ లభిస్తోంది. సేల్‌లో మరింత తక్కువకే కొనుగోలు చేయొచ్చని అమెజాన్ తెలిపింది. శాంసంగ్ గెలాక్సీ ఎస్23 , ఎస్ 23 ప్లస్ ఫోన్లను ప్రస్తుతం రూ.10వేల డిస్కౌంట్‌తో విక్రయిస్తున్నారు. సేల్ సమయంలో కొనుగోలు చేస్తే అదనపు డిస్కౌంట్ పొందొచ్చు.

## ట్విట్టర్ మాజీ సీఈఓ న్యూ వెంచర్..

### చాట్‌జీపీటీ తరహా చాట్ బోట్ తయారీకి పరాగ్ అగర్వాల్ రెడీ..!

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత చాట్‌జీపీటీ చాట్ బోట్ అంటే ఇప్పుడు టెక్నాలజీ రంగంలో హల్‌చల్. మైక్రోసాఫ్ట్ దన్నుతో పని చేస్తున్న ఓపెన్ ఏఐ స్టార్టప్ ఆవిష్కరించిందే చాట్‌జీపీటీ.ఓపెన్ ఏఐ చాట్‌జీపీటీ సక్సెస్ అయిన తర్వాత టెక్నాలజీ సంస్థలు, టెక్ నిపుణులు అందరూ సొంతంగా ఏఐ ఆధారిత చాట్‌బోట్ తయారీపై కేంద్రీకరించారు. ఆ జాబితాలో జత కలిశాడు మన పరాగ్ అగర్వాల్.. ఈయన ఎవరో కాదు.. 2022లో మైక్రో బ్లాగింగ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్విట్టర్'ను ఎలన్ మస్క్ టేకోవర్ చేయక ముందు ఆ సంస్థ సీఈఓగా పరాగ్ అగర్వాల్ పని చేశారు.




పరాగ్ అగర్వాల్ భారత సంతతికి చెందిన ఎన్నారై.. తాను ప్రారంభించిన ఏఐ స్టార్టప్ కోసం రూ. 249,34,28,880 (30 మిలియన్ల డాలర్లు) నిధులు సేకరించారు. తొలి దశలో చాట్‌జీపీటీని సృష్టించిన ఓపెన్‌ఏఐకి మద్దతుదారుగా ఉన్న ఖోస్లా వెంచర్స్.. ఇప్పుడు పరాగ్ అగర్వాల్ ఇన్షియేటివ్‌కు దన్నుగా నిలిచింది. దీంతోపాటు మరో రెండు ప్రముఖ వెంచర్ క్యాపిటలిస్ట్ సంస్థలు 'ఇండెక్స్ వెంచర్స్', 'ఫస్ట్ రౌండ్ క్యాపిటల్' కూడా పరాగ్ అగర్వాల్ స్టార్టప్ కంపెనీలో చేతులు కలిపాయి. అయితే, పరాగ్ అగర్వాల్ తన వెంచర్ పేరు వెల్లడించలేదు. చాట్‌జీపీటీ డెవలప్ చేసిన.. %--%సాఫ్ట్‌వేర్ ఫర్ డెవలపర్స్ ఆఫ్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్' తరహాలోనే పరాగ్ అగర్వాల్ ఏఐ వెంచర్ పేరు ఖరారు చేస్తారని తెలుస్తున్నది. 2022లో 44 బిలియన్ డాలర్లకు ట్విట్టర్'ను టేకోవర్ చేసిన కొద్దికాలానికే సీఈఓగా ఉన్న పరాగ్ అగర్వాల్'ను ఎలన్ మస్క్ తొలగించారు. 2021 నవంబర్‌లో ట్విట్టర్ సీఈఓగా నియమితులయ్యారు. ట్విట్టర్ అధినేతగా ఎన్నికైన తొలి భారత్-అమెరికా సంతతి టెక్ ప్రొఫెషనల్ పరాగ్ అగర్వాల్ కావడం గమనార్హం. ఐఐటీ-బాంబే, స్టాన్ ఫర్డ్ యూనివర్సిటీల్లో విద్యాభ్యాసం చేసిన పరాగ్ అగర్వాల్ 2011లో ట్విట్టర్ లో చేరారు. ట్విట్టర్.. ప్రస్తుత 'ఎక్స్'లో అప్పట్లో పని చేస్తున్న సిబ్బంది కేవలం వెయ్యి లోపే, నాటి నుంచి క్రమంగా తన స్కిల్స్ పెంచుకుంటూ 2017లో ట్విట్టర్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా నియమితులయ్యారు.



## రెండు రోజుల్లోనే ముగిసిన మ్యాచ్..

### కేప్‌టౌన్ పిచ్‌పై ఐసీసీ సీరియస్

కేప్‌టౌన్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన రెండో టెస్టులో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ విజయం కన్న ఈ మ్యాచ్‌కు ఉపయెగించిన పిచ్ ఎక్కువ వార్తల్లో నిలిచింది.

ఈ మ్యాచ్ కేవలం ఒకటిన్నర రోజుల్లోనే ముగిసింది. టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యంత వేగంగా ముగిసిన మ్యాచ్‌గా కేప్‌టౌన్ టెస్టు రికార్డులకెక్కింది.
ఈ పిచ్‌పై పేసర్లు పండగ చేసుకున్నారు. ఈ మ్యాచ్ తొలి రోజు ఏకంగా 23 వికెట్లు నేలకూలాయి. దీంతో ఈ మ్యాచ్‌లో ఉపయోగించిన పిచ్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ పిచ్‌పై ఇరు జట్ల కెప్టెన్‌లు డీన్ ఎల్గర్, రోహిత్ శర్మ సైతం అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఐసీసీ సీరియస్..

ఈ నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్ పిచ్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. రెండో టెస్టుకు ఉపయోగించిన పిచ్ నాసిరకంగా ఉందని ఐసీసీ పేర్కొంది. నిబంధనల ప్రకారం దక్షిణాఫ్రికా క్రికెట్‌ను మందలిస్తూ న్యూలాండ్స్ పిచ్‌కు ఒక డీమెరిట్ పాయింట్ విధించింది. ఈ మ్యాచ్‌కు రిఫరీగా వ్యవహరించిన క్రిస్ బ్రాడ్ నివేదిక ప్రకారం ఐసీసీ ఈ నిర్ణయం తీసుకుంది.

"న్యూలాండ్స్‌లోని పిచ్‌లో బ్యాటింగ్ చేయడం కష్టంగా మారింది. మ్యాచ్ జరుగుతున్న కొద్దీ బంతి భయంకరంగా బౌన్స్ అయింది. షాట్లు ఆడేందుకు చాలా కష్టమైంది. బౌన్స్ కారణంగానే వికెట్లు కూడా ఎక్కువగా నేలకూలాయి" అని బ్రాడ్ పేర్కొన్నారు.

## అతడు ఓపెనర్‌గా వస్తే..

### లారా 400 పరుగుల రికార్డు బద్దలవ్వాల్సిందే'




ఆస్ట్రేలియా టెస్టు క్రికెట్‌లో స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ శకం ముగిసిన సంగతి తెలిసిందే. పాకిస్తాన్‌తో మూడో టెస్టు సిరీస్ అనంతరం తన 13 ఏళ్ల కెరీర్‌కు వార్నర్ ముగింపు పలికాడు.

దీంతో టెస్టుల్లో డేవిడ్ వార్నర్ వారుసుడు ఎవరన్నది ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చనడుస్తోంది.

అయితే టెస్టుల్లో ఆసీస్ ఓపెనర్‌గా వార్నర్ స్థానాన్ని సీనియర్ స్టీవ్ స్మిత్ భర్తీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ తన అభిప్రాయాలను వెల్లడించాడు. ఆసీస్ ఇన్నింగ్స్‌ను స్టీవ్ స్మిత్‌నే ప్రారంభించాలని క్లార్క్ తెలిపాడు. కాగా వార్నర్ స్దానం కోసం మార్కస్ హారిస్, కామెరాన్ బాన్‌క్రాఫ్ట్, మాట్ రెన్‌షా వంటి ఆటగాళ్లు పోటీలో ఉన్నారు.

"స్టీవ్ స్మిత్ ఓపెనర్‌గా రావాలని నేను కోరుకుంటున్నాను. అతడు ఓపెనర్‌గా వస్తే ఏడాదిలోనే టెస్టుల్లో నంబర్‌వన్ బ్యాటర్‌గా అవతరిస్తాడు. స్మిత్ అద్భుతమైన ఆటగాడు.
మూడో స్దానంలో బ్యాటింగ్ చేసే సత్తా ఉన్న ఆటగాడు ఏ స్థానంలో వచ్చినా మెరుగ్గా రాణించగలడు. అతడి బ్యాటింగ్ టెక్నిక్ కూడా చాలా బాగుంటుంది. అతడు బంతిని చక్కగా గమనించి ఆడుతాడు.

స్మిత్ కూడా ఓపెనర్ పాత్ర పోషించేందుకు సిద్దంగా ఉన్నాడని నేను భావిస్తున్నాను. అతడు ఓపెనర్‌గా వస్తే 12 నెలల్లోనే అత్యుత్తమ ఓపెనర్‌గా నిలుస్తాడు. అంతేకాకుండా బ్రియాన్ లారా 400 పరుగుల రికార్డును బద్దలు కొట్టినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని ఈఎస్పీఎన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.
కాగా స్వదేశంలో పాకిస్తాన్‌తో టెస్టు సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన ఆసీస్.. ఇప్పుడు కరేబియన్లతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో తలపడేందుకు సిద్దమవుతోంది. జనవరి 17 నుంచి ఆడిలైడ్ వేదికగా ఈ సిరీస్ ప్రారంభం కానుంది.

## వార్నర్ 'గ్రేట్' క్రికెటర్ కాదు..



ఆస్ట్రేలియా వెటరన్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ గురించి ఆ జట్టు మాజీ కోచ్ జాన్ బుకానన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వార్నర్ మెరుగైన బ్యాటరేనని..అయితే, అంత గొప్ప ఆటగాడేమీ కాదని అన్నాడు. ఆసీస్ గ్రేట్ అన్న జాబితాలో అతడికి చోటు దక్కే ప్రసక్తే లేదన్నాడు.కాగా ఆసీస్ ఓపెనర్‌గా ఎన్నో రికార్డులు సాధించిన వార్నర్ ఇటీవలే టెస్టు క్రికెట్ నుంచి రిటైరయ్యాడు. పాకిస్తాన్‌తో జరిగిన సిరీస్ సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో సంప్రదాయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. వన్డేల నుంచి కూడా తప్పుకొంటున్నట్లు ప్రకటించిన అతడు ఇకపై టీ20లకు మాత్రమే పరిమితం కానున్నాడు.ఈ నేపథ్యంలో ఫాక్స్ న్యూస్‌తో మాట్లాడుతున్న సందర్భంగా ఆసీస్ మాజీ కోచ్ జాన్ బుకానన్‌కు వార్నర్‌ను 'గ్రేట్' అనొచ్చా అనే ప్రశ్న ఎదురైంది. ఇందుకు బదులిస్తూ.. "లేదు.. నేనైతే అలా అనుకోవడం లేదు. తన కెరీర్ ఆసాంతం అతడు అద్భుతంగా ఆడాడు.వందకు పైగా టెస్టులు ఆడిన అనుభవం అతడికి ఉంది. 8 వేలకు పైగా పరుగులు సాధించాడు. 160కి పైగా వన్డేలు, 100 వరకు టీ20లు ఆడాడు. మూడు ఫార్మాట్లలో అతడి బ్యాటింగ్ సగటు కూడా బాగానే ఉంది. స్ట్రైక్ రేటు కూడా బాగుంది. ప్రదర్శనపరంగా అతడు మెరుగైన స్థానంలో ఉన్నాడు.

# నాగార్జున రొమాంటిక్ హీరో.. 'నా సామిరంగ'లో ఆ సీన్స్ ఉన్నాయి



ఆషికా రంగనాథ్..ప్రస్తుతం టాలీవుడ్‌లో ఎక్కువగా వినిపిస్తోన్న పేరు ఇది. 'అమిగోస్'చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన ఈ కన్నడ భామ.. తనదైన అందం, అభినయంతో ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం 'నా సామిరంగ'చిత్రంలో నాగార్జునకు జోడీగా నటిస్తోంది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కాబోతుంది. ఈ నేపథ్యంలో ఆషికా రంగనాథ్ విలేకర్లతో ముచ్చటించారు. ఈ విశేషాలు..

దర్శకుడు విజయ్ బిన్నీ ఈ కథ చెప్పినప్పుడు ఎలా అనిపించింది?
చాలా సర్ ప్రైజ్ అయ్యాను. నాలాంటి న్యూ కమ్మర్ కి నాగార్జున గారు లాంటి బిగ్ స్టార్ తో నటించే అవకాశం రావడం నా అదృష్టం. ఇందులో వరాలు అనే పాత్రలో కనిపిస్తాను. నా పాత్రకు చాలా మంచి ప్రాధాన్యత ఉంది. రెండు వేరియేషన్స్ లో నా పాత్ర కనిపిస్తుంది. పాత్రపై చాలా నమ్మకంగా ఉన్నాను. తప్పకుండా వరాలు పాత్ర అందరినీ అలరిస్తుందనే నమ్మకం ఉంది.

మీ పాత్రలో మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు ఏమిటి ?
వరాలు చాలా స్వతంత్ర భావాలు కలిగిన అమ్మాయి. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో కథానాయికల పాత్రలు కొంచెం సున్నితంగా ఉంటాయి. కానీ వరాలు పాత్ర మాత్రం రెబల్. ఈ సినిమా చూసిన తర్వాత అమ్మాయి అంటే ఇలా ఉండాలనే భావన కలిగించే పాత్ర ఇది. అలాంటి పాత్ర చేయడం చాలా ఎక్సయిటింగ్ అనిపించింది. నా సామిరంగ తెలుగుదనం ఉట్టిపడే పక్కా కమర్షియల్ ఎంటర్ టైనర్. తప్పకుండా అందరినీ అలరిస్తుంది.

నాగార్జున గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?
నాగార్జున గారితో వర్క్ చేయడం అద్భుతమైన అనుభూతి. నాగార్జున గారు ఛార్మింగ్, అమెజింగ్ పెర్ఫార్మర్. అలాంటి పెద్ద స్టార్ తో పని చేయడం నిజంగా నా అదృష్టం. నాగార్జున గారు చాలా స్వీట్ పర్సన్. అంత పెద్ద స్టార్ ఉన్న ఈ చిత్రంలో వరాలు లాంటి అద్భుతమైన పాత్ర దక్కడం చాలా లక్కీగా ఫీలవుతున్నాను.

ఇందులో నాగార్జున గారి పాత్రకు, మీ పాత్రకు మధ్య రొమాంటిక్ కెమిస్ట్రీ ఎలా ఉంటుంది ?
నాగార్జున గారు రొమాంటిక్ హీరో. ఈ చిత్రంలో కూడా కథకు అనుగుణంగా మా పాత్రల మధ్య మంచి రొమాంటిక్ సీన్స్ ఉన్నాయి. అలాగే ఇందులో అల్లరి నరేష్ , రాజ్ తరుణ్ పాత్రలకు కూడా ప్రత్యేకమైన రొమాంటిక్ స్టోరీస్ ఉన్నాయి. పాత్రలన్నీ చాలా అందంగా తీర్చిదిద్దారు. ఇందులో నరేష్, రాజ్ తరుణ్ తో చాలా మంచి కాంబినేషన్ సీన్స్ ఉన్నాయి. అవన్నీ ప్రేక్షకులకు చక్కని వినోదాన్ని పంచుతాయి.

ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?
కీరవాణి గారు స్వరపరిచిన మగధీర, బాహుబలి, ఆర్ఆర్ఆర్ ఇలా అనేక చిత్రాలు చూశాను. ఆయన పాటలు విన్నాను. ఆయన లాంటి పెద్ద మ్యూజిక్ డైరెక్టర్ సినిమాలో భాగం కావడం చాలా అనందంగా ఉంది. నా సామిరంగలో పాటలన్నీ అద్భుతంగా ఉంటాయి. ఇప్పటికే విడుదలైన పాటలకు అన్ని వైపుల నుంచి చాలా మంచి స్పందన వస్తోంది.




# మహానటి విడుదలైన రోజే కల్కి

## తేదీని ఖారు చేసిన మూవీ మేకర్స్

రెబల్ స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా రూపొందుతున్న సైన్స్ ఫిక్షన్ అండ్ ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్ 'కల్కి 2989 ఏడీ' విడుదల తేదీ ఖరారు చేశారని తెలిసింది. మెగాస్టార్ చిరంజీవి క్లాసిక్ ఫిల్మ్ రిలీజ్ రోజే ఆ సినిమా థియేటర్లలోకి రానుందని సమాచారం. మే 9, 2024లో 'కల్కి' సినిమాను విడుదల చేయడానికి నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్ సన్నాహాలు చేస్తోందని ఫిల్మ్ నగర్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఆ రోజే ఎందుకు? స్పెషాలిటీ ఏమిటి? అంటే... చిరంజీవి, శ్రీదేవి జంటగా వైజయంతి మూవీస్ ప్రొడ్యూస్ చేసిన 'జగదేక వీరుడు అతిలోక సుందరి' ఆ రోజే విడుదల అయ్యింది. మే 9కి, 'కల్కి' సినిమాకు మరొక అనుబంధం ఏమిటంటే... దర్శకుడు నాగ్ అశ్విన్. ఆయన దర్శకత్వం వహించిన సావిత్రి బయోపిక్ 'మహానటి' విడుదలైనది కూడా ఆ రోజే. వైజయంతి మూవీస్ సమర్పణలో స్వప్న సినిమా పతాకంపై అశ్వినీదత్ కుమార్తెలు స్వప్న దత్, ప్రియాంక దత్ ఆ సినిమాను ప్రొడ్యూస్ చేశారు. దర్శక, నిర్మాతలకు బాగా కలిసి వచ్చిన రోజు కావడంతో మే 9న 'కల్కి'ని కూడా విడుదల చేయాలని డిసైడ్ అయ్యారని తెలిసింది. మహానటి' తర్వాత నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న సినిమా 'కల్కి 2989 ఏడీ'. ఈ చిత్రాన్ని రూ. 400 కోట్ల నిర్మాణ వ్యయంతో తెరకెక్కిస్తున్నట్లు టాలీవుడ్ టాక్. తొలుత ఈ సినిమాను సంక్రాంతికి విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే... ప్రభాస్ 'సలార్' డిసెంబర్ 23న థియేటర్లలోకి వచ్చింది. ఆ సినిమా విడుదల తేదీ వెల్లడించిన సమయంలో సంక్రాంతికి విడుదల కాదని ప్రేక్షకులకు సైతం అర్థమైంది. వేసవిలో విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. 'కల్కి' సినిమాలో ప్రభాస్ సరసన బాలీవుడ్ బ్యూటీ దీపిక పదుకోన్ కథానాయికగా నటిస్తున్నారు. ప్రభాస్, దీపిక జంటగా నటిస్తున్న తొలి చిత్రమిది. తెలుగులో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సరసన 'లోఫర్'... హిందీలో 'ఎంఎస్ ధోని', 'బాఘీ 2', 'భారత్', 'ఏక్ విలన్ రిటర్న్స్' సినిమాలు చేసిన దిశా పటానీ కీలక పాత్ర చేస్తున్నారు. ఆమెది సెకండ్ హీరోయిన్ రోల్ అని టాక్. భారతీయ చిత్ర పరిశ్రమలో లెజెండరీ హీరోలు బిగ్ బి అమితాబ్ బచ్చన్, లోక నాయకుడు కమల్ హాసన్ సైతం 'కల్కి 2989 ఏడీ' సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. కమల్ హాసన్ విలన్ రోల్ చేస్తున్నారని సమాచారం. అయితే... ఆ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా వెల్లడించలేదు.




# గుంటూరు కారం మూవీ టిక్కెట్స్ పెంచుకోవచ్చు

మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ లో వస్తున్న 'గుంటూరు కారం' నిత్యం వార్తల్లో వుంటోంది. ఆ సినిమా ప్రీ రిలీజ్ వేడుక జనవరి 6న హైదరాబాదులోని యూసుఫ్ గూడ, పోలీసు గ్రౌండ్స్ లో జరగాల్సి ఉండాగా, ఆ వేడుకకి పోలీసు అధికారుల అనుమతి లేకపోవటంతో రద్దు చేశారు. ఇప్పుడు ఆ వేడుక గుంటూరులో చేపట్టారు. అలాగే ఆ సినిమాకి తెలంగాణ ప్రభుత్వం బెనిఫిట్ షోస్ కి అనుమతి ఇస్తుందా, ఇవ్వదా అనే సందేహం కూడా మహేష్ బాబు అభిమానుల్లో చోటుచేసుకుంది. అయితే తెలంగాణ ప్రభుత్వం ఒక జీఓ ని విడుదల చేసింది. అందులో 'గుంటూరు కారం' సినిమాకి మొదటి వారం టికెట్ ధరలు పెంపునకు అనుమతి ఇచ్చినట్టుగా పేర్కొంది. మల్టీప్లెక్స్ లో రూ. 100 రూపాయలు, సింగిల్ థియేటర్స్ లో రూ. 65 రూపాయలు పెంచుకోవచ్చని ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్టుగా ఆ జీవోలో వుంది. ?అలాగే ఈ సినిమా విడుదలైన అన్ని థియేటర్స్ లో ఒక ఉదయం 4 గంటల నుండి ఆటలు వేసుకోవచ్చు అని ప్రభుత్వం జీవోలో చెప్పింది. ఈ అదనపు ఆట మొదటి వారానికి మాత్రమే వర్తిస్తుందని చెప్పిం

# డెవిల్ కలెక్షన్స్ వీక్



నందమూరి కళ్యాణ్ రామ్ సినిమా 'డెవిల్' గతనెల విడుదలైంది. ఈ సినిమాకి చెప్పుకోదగ్గ రివ్యూస్ మాత్రం రాలేదనే చెప్పాలి. ఈ సినిమా కొంచెం వివాదంలో కూడా వుండింది. సంక్రాంతికి కొత్త సినిమాలు విడుదలవుతుండంతో ఇక డెవిల్‌కు కలెక్షన్లు కష్టమేనని అంటున్నారు. ముందుగా నవీన్ మేడారం ఈ సినిమాకి దర్శకుడు, కానీ మధ్యలో ఈ సినిమాకి తనే దర్శకత్వం చేశానని నిర్మాత అభిషేక్ నామ చెప్పారు. అందుకని దర్శకుడిగా అభిషేక్ నామ పేరు వేసుకున్నారు. ఈ సినిమా విడుదలకి ముందు రోజు నవీన్ మేడారం ఈ 'డెవిల్' సినిమా గురించి ఒక పెద్ద లేఖని తన సామజిక మాధ్యమంలో పెట్టారు కూడా.ఇలా ఒక వివాదంలో విడుదలైన ఈ సినిమా కథ 1945 సంవత్సరం ప్రాంతంలో జరిగిన కథ. ఈ సినిమాకి నిర్మాత అభిషేక్ నామ చాలా ఖర్చు పెట్టారని పరిశ్రమలో ఒక టాక్ నడుస్తోంది. సుమారు రూ.40 కోట్లకి పైగానే ఖర్చు పెట్టారని అంటున్నారు, మరి అది ఎంతవరకు నిజమనేది నిర్మాతకు తెలియాలి. కానీ ఇది పీరియడ్ డ్రామా కథ కాబట్టి, ఒక్కో సన్నివేశం చూస్తూ ఉంటే ఈ సినిమాకి బాగానే ఖర్చు పెట్టినట్టుగా కనపడుతోంది. కళ్యాణ్ రామ్ పక్కన సంయుక్త కథానాయికగా నటించగా, ఇందులో మాళవిక నాయర్ ఇంకో ముఖ్య పాత్రలో కనపడింది.

# బర్త్‌డే అంటేనే భయమేస్తోంది

మరణించిన అభిమానుల కుటుంబాలకు యశ్ పరామర్శ



పాన్ ఇండియా స్టార్ యశ్ పుట్టినరోజు రోజు సందర్భంగా సోమవారం కటౌట్లు కడుతూ కరెంట్ షాక్ తగిలి ముగ్గురు అభిమానులు మృతి చెందడంపై నటుడు యశ్ తీవ్ర ఆవేదనకు లోనయ్యాడు. అసలు బర్త్‌డే అంటేనే భయమేస్తోందిన వ్యా÷-యానించాడు. ఈ క్రమంలో మృతుల కుటుంబాలను యశ్ ఓదార్చారు. షూటింగ్ పనులతో బిజీగా ఉన్న అయన ఈ సంఘటన గురించి తెలియగానే ప్రత్యేక విమానంలో హుబ్లీకి వచ్చి ఆపై కారులో గదగ్ జిల్లాలోని సురంగి గ్రామానికి చేరుకున్నారు. చనిపోయిన యువకుల కుటుంబాలను చూసి చలించిపోయారు. స్వయంగా బాధితుల ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారికి కుటుంబానికి అండగా ఉంటానని మాటిచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 'రాష్ట్రంలో మళ్లీ కోవిడ్ కేసులు పెరుగుతున్నాయని వార్తలు వస్తుండటంతో నేను ఈసారి పుట్టినరోజు వేడుకలు చేసుకోకూడదని నిర్ణయించుకున్నా. ఇదే విషయాన్ని నాలుగు రోజుల ముందే అభిమానులకు తెలియజేశా. నన్ను కలిసేందుకు ఎవరూ రావొద్దని చెప్పాను. ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు మరణించారంటే నాకు చాలా బాధగా ఉంది. చేతికి వచ్చిన బిడ్డలు ఇక తిరిగిరారని తెలిస్తే ఆ కుటుంబ పరిస్థితి ఎలా ఉంటుందో నాకు తెలుసు. ఆ యువకుల కుటుంబానికి ఏది అవసరమో అది నేను చేస్తాను. ఆ తల్లిదండ్రులకు ఎంత నష్టపరిహారం ఇచ్చినా వారి పిల్లలు తిరిగిరారు. కానీ ఆ కుటుంబాల కోసం ఎప్పటికీ నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. 'ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయనే నా పుట్టినరోజున బ్యానర్లు, కటౌట్లు పెట్టడం మానేయాలి ఎన్నో సార్లు కోరాను. నాపై ప్రేమను చూపించాలంటే మీ భవిష్యత్తు కోసం ఏదైనా చేసుకోండి. నేను ఇక్కడకు వచ్చేటప్పుడు కూడా కొందరు బైకులపై వేగంగా నా కారును ఫాలో అయ్యారు. దయచేసి అలా చేయకండి. ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టే నాకు పుట్టినరోజు వస్తోందంటేనే భయమేస్తోంది. నేను మిమ్మల్ని చేతులు జోడించి అడుగుతున్నా.. ఇలాంటి పనులు మరోసారి చేయకండి. ఇక నుంచైనా ఇలాంటి ప్లెక్సీలు కట్టడం వంటి పనులు వదిలేయండి. ఇంత ప్రమాదకరమైన ప్రేమను తెలపడం ఎవరికీ ఇష్టం ఉండదు' అని యశ చెప్పారు.